వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
బుధవారం 10, జనవరి 2024 16 పేజీలు

# సీఎంఆర్ బియ్యం లక్ష్యాలను పూర్తిచేయాలి

**జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య**



*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*
యాసంగి (సీఎంఆర్) బియ్యం లక్ష్యం పది రోజుల్లో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య మిల్లర్లను ఆదేశించారు. మంగళవారం జనగామ జిల్లాలోని దేవరుప్పుల మండలం మన్‌పహాడ్‌లోని శ్రీసాయి మోడ్రనన రైస్‌మిల్, లింగాలఘణపురం మండలం కృష్ణాజీగూడెం, శ్రీ విజయదుర్గా రైస్‌మిల్లులను తనిఖీచేశారు. ఈసందర్భంగా సీఎంఆర్ లక్ష్యాలను పదిరోజుల్లో పూర్తిచేయాలని మిల్లర్లను

16లో..

## ముంచుకొస్తున్న,,,

# ముహూర్తం



2 లో..

- ఫిబ్రవరి 21 నుండి 24 వరకు తేదిలు ఖరారు
- ఫిబ్రవరి 21 కన్నెపెళ్ళి నుండి సారలమ్మ పూనుగొండ్ల నుండి పగిడిద్దరాజు, కొండాయి నుండి గోవిందరాజులు గద్దెపైకి రాక
- ఫిబ్రవరి 22న చిలకలగుట్ట నుండి కుంకుమ భరణి రూపంలో గద్దెపైకి సమ్మక్క
- ఫిబ్రవరి 23న భక్తులు మొక్కులు చెల్లించుకోవడం జరుగును
- ఫిబ్రవరి 24న దేవతలు తిరిగి

*మేడారం, ప్రభాతవార్త :*
ముహూర్తం ముంచుకొస్తుంది. మహాశుద్ధ పౌర్ణమిని పురస్కరించుకుని పున్నమి వెన్నెల రానే వస్తుంది. ఇంకా 40 రోజులే ఉంది. ముహూర్తం ఖరారు తేదీలు ఆరు నెలల ముందు గానే వెల్లడించారు. ప్రభుత్వం కూడా చేపట్టేందుకు రూ.75 కోట్లను మంజూరు చేస్తూ తొందరగా పనులు చేపట్టి భక్తులకు అనుగుణంగా చేయాలని ప్రభుత్వం ఆదే శించింది. ఫిబ్రవరి 21న కన్నెపెల్లి నుండి సారలమ్మ, పూనుగొండ్ల పగిడిద్దరాజు, కొండాయి నుండి గోవింద రాజు గద్దెపైకి రాను న్నారు. 22న చిలకల గుట్ట నుండి గురువారం రోజున రాత్రి సమ్మక్క దేవత కుంకుమ భరణి రూపంలో గద్దెకు చేరుతుంది. ఈ క్రమంలో 23వ తేదీన భక్తులు దేవతలకు సమర్పించే మొక్కులను చెల్లించుకోవడం జరుగుతుంది. 24న దేవతలు గద్దెల పై నుండి వన ప్రవేశం చేస్తారు. మహాజాతర అనంతరం వారం రోజులకు సమ్మక్క, సారలమ్మ పూజారులు, 28వ తేదీన మహా జాతర తిరుగు పండుగను నిర్వహించ నున్నారు.

**పెరిగిన భక్తుల రద్దీతో జాతర ప్రాంగణాలు**

పెరిగిన భక్తుల రద్దీతో జాతర ప్రాంగణం అంతా కిటకిటలాడుతుంది. క్యూలైన్‌లను ఏర్పాటు చేసేందుకు దేవాదాయ శాఖ అధికారులు ప్రయత్నం చేస్తున్నప్పటికి అవకాశం లేకుండా పోతుంది. ఉన్నట్టుండి ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఒక్కసారిగా భక్తుల రావడంతో అధికారులకు వీలు కలుగకుండా పోతుంది. భక్తులు ముందు రోజున వచ్చినట్లు అయితే అధికారులు తమ ప్రయత్నాలలో నిమగ్నమై చేసేటట్లు వీలు కలుగుతుంది. కానీ పొరుగు రాష్ట్రాల నుండి వచ్చే భక్తులు అదునుగా రావడంతో ఏమీ చేయలేకపోతున్నారు. గద్దెలపై కిటకిటలాడడంతో గేట్లను మూసి వేసి బయట నుండే దర్శనం కల్పిస్తున్నారు. భక్తులు తొక్కిలలాట లేకుండా వాలంటీర్లను, పోలీసుల సేవలను వినియోగించు కుంటున్నారు. గద్దెల ప్రాంగణమే కాకుండా ఐటిడిఏ క్యాంపు ఆఫీసు ముందు రోడ్డు చిలకలగుట్టకు వెళ్ళే రోడ్లు భక్తులతో నిండిపోతున్నాయి.



## వైద్యశాఖ అధికారులు..

# అప్రమత్తంగా ఉండాలి

16లో..

- కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్


*మహబూబాబాద్, ప్రభాతవార్త*
వైద్యశాఖ అధికారులు విధి నిర్వహణ పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ ఆదేశించారు. మంగళవారం ఐడిఓసిలోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో వైద్యాధికారులతో వైద్యశాఖ ప్రగతి నిర్వహణ తీరును పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్యశాఖ అధికారులు విధి నిర్వహణ పట్ల అంకితభావంతో పనిచేయాలని నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. తొలుత తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలో నిర్వహిస్తున్న వైద్యశాఖ పనితీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. గూడూరు, గార్ల కమ్యూనిటి హెల్త్‌సెంటర్‌లు 30పడకల ఆసుపత్రులగా తమ పరిధిలో ఉన్నాయని జిల్లా వైద్యవిధాన పరిషత్ పర్యవేక్షకులు డాక్టర్ వెంకట్రాములు తెలిపారు. తొర్రూరు, మరిపెడ ఆసుపత్రుల్లో కూడా తమ పరిధిలోకి రానున్నాయని కలెక్టర్ దృష్టికి తీసుకవచ్చారు. అనంతరం మెడికల్ కళాశాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. సర్వేనెంబర్ 551లో 30ఏకరాల్లో మెడికల్ కళాశాల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయన్నారు. 150మంది విద్యార్థులతో మొదటి సంవత్సరం పూర్తి అవగా రెండవ సంవత్సరం కొనసాగుతుందన్నారు. సాధారణ ఆసుపత్రి నిర్వహణ తీరును పర్యవేక్షకులు శ్రీనివాస్ వివరిస్తూ 100 పడకలతో కొనసాగుతున్న ఏరియా ఆసుపత్రిని 330బెడ్స్‌తో రోగులకు అందుబాటులోకి తెచ్చామన్నారు. జిల్లావైద్య ఆరోగ్యశాఖ పనితీరును డాక్టర్ అంబరీష వివరిస్తూ జిల్లాలో 20ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నట్లు మరో మూడు అదనంగా చేపట్టినట్లు తెలిపారు. రెండు కమ్యూనిటి హెల్త్‌సెంటర్‌లు ఉండగా 173సబ్‌సెంటర్లు ఉన్నాయని, 139హెల్త్ వెల్నెస్ సెంటర్‌లు

## అక్రమ వెంచర్లకు అడ్డాగా...

# నెక్కొండ

16 వ పేజీలో

- పట్టించుకోని తహసిల్దార్
- బాంబులతో పేల్చి చదును చేసి అనుమతులు లేకుండా వెంచర్ల ఏర్పాటు




*ప్రభాతవార్త, వరంగల్ జిల్లా ప్రతినిధి*
నర్సంపేట నియోజకవర్గంలోని అతిపెద్ద మండలకేంద్రమైన నెక్కొండ అక్రమ వెంచర్లకు అడ్డాగా మారింది. రోజు రోజుకు ధరలకు రెక్కలు వస్తుండడంతో ప్రభుత్వ భూమిని కబ్జాదారులు కాజేస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతి నిధులు వారికి అండగా ఉండడంతో భూమాఫియా భూతంలా విస్తరిస్తోంది. తాజాగా మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపం లోని భూమిని ప్లాట్లు చేసి అమ్ము తున్నారు.

**- బాంబులతో పేల్చి.. ప్లాట్లు చేసి..:**
ప్రభుత్వ కళాశాలకు ఆనుకొని ఉన్న భూమిని ఉన్న బండ రాళ్లను బాంబులతో పేల్చడంతో వివాదా స్పదమైంది. కళాశాలకు సమీపంలో బాంబులు పేల్చారు. కళాశాలకు సెలవు ఉన్న రోజులో భూమిని చదును

## నేడే వీరభద్రుని బ్రహ్మోత్సవాలు

# ప్రారంభం

16 వ పేజీలో



- నేడే కళ్యాణ మహోత్సవం
- ఆలయ కమిటీ లేకుండానే బ్రహ్మోత్సవాలు
- బ్రహ్మోత్సవాల అతిధులుగా మంత్రులు రాక

*భీమదేవరపల్లి ప్రభాతవార్త:*
తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన నేడే వీర భద్రుడు బ్రహ్మోత్సవాలు కళ్యాణ మహో

# అక్రమ వెంచర్లకు అడ్డాగా నెక్కొండ

**మొదటి పేజి తరువాయి :**

చేయడానికి బాంబులు ఉప యోగించారు. కళాశాల లోని మైదా నంలో బండలు వచ్చి పడ్డాయి. దీనిపై అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదు. బాంబులతో పేల్చినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. దీనిపై ప్రజలు అసహనం వ్యక్తం చేశారు. కొన్ని రోజులు పనులు నిలిపివేసి ఇటీవల మళ్లీ భూమిని చదునుచేసి ప్లాట్లుగా విభజించారు.

**-అనుమతులు లేకుండానే..:**

ప్లాట్ల ఏర్పాటుకు ఎలాంటి అను మతులు లేకుండానే ప్లాట్లు చేసి అమ్మకానికి సిద్ద పడ్డారు. కోట్లల్లో విలువచేసే భూములు ఎలాంటి అనుమతులు లేకుండా అమ్ముకోవడానికి సిద్ద మయ్యారు. వెంచర్ ఏర్పాటుకు అనుమతులు అవసరం.. రాజు తలుచుకుంటే ఎలాంటి అనుమ



తులైననా వస్తాయనే నమ్మకంతో విచ్చలవిడిగా వెంచర్ ఏర్పాటుకు సిద్దమయ్యారు. ప్రభుత్వ కళాశాల భూమిని కూడా ఆక్రమించుకున్నారని గతంలో కళాశాల ప్రిన్సిపాల్ తహసీల్దార్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదనే విమర్శలు వినిపి స్తున్నాయి.

**- అధికారులు స్పందిస్తారా..:**

సామా న్యుడికి అందుబాటులో లేకుండా పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వెంచర్లు ఏర్పాటు చేస్తుంటే అధికారులు మాత్రం పట్టించు కోవడం లేదు. పేదోడి ఇంటి నిర్మాణం కోసం పలు కొర్రీలు పెట్టే అది .కారులు అక్రమ వెంచర్ల ఏర్పాటుపై స్పందించ కపోవడంపై విమ ర్శలు వినిపిస్తున్నాయి. అక్రమ వెంచర్లకు కట్టవేసి ప్రభుత్వ భూములను ఆదుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# మేడారం తేదీలు ముంచుకొచ్చే ...!

**మొదటి పేజి తరువాయి :**

ఁ వెళ్ళే రోడ్లు భక్తులతో నిండిపోతున్నాయి.

**-అధికార యంత్రాంగం అంతా ఏర్పాట్ల కోసం ప్రయత్నాలు**

జాతరకు ముందస్తుగానే మొక్కులు సమర్పించు కోవడంతో భక్తుల రద్దీని చూసి



దేవాదాయ శాఖ అధికారులు, ఐటిడిఏ అది కారులు ముందస్తుగానే కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐటిడిఏ పీవో అంకిత్ ఆదేశాల మేరకు స్థానిక



పోలీసులు భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లను చేశారు. ఏ రోజుకు ఆ రోజుగా జాతర ప్రాంగణం అంతా ఉంటూ సేవలందిస్తున్నారు. తాడ్వాయి ఎస్సై ఆధ్వర్యంలో పోలీసులు ట్రాఫిక్ జామ్ కాకుండా భక్తులను నియంత్రిస్తున్నారు. వాహనాలు ఇటు వైపుగా రాకుండా చిలకలగుట్ట



వైపు వెళ్ళాలని సూచిస్తున్నారు. ఎండోమెంట్ అధికారులు కూడా ఇబ్బందిని ఏర్పాటు చేసి భక్తులు వరుస క్రమంలో వెళ్ళే విధంగా సూచిస్తు న్నారు. దీంతో భక్తులకు ఇబ్బందులు కలుగ కుండా దేవతలను సునాయసంగా దర్శనం చేసుకుని తిరిగి వెళ్తున్నారు.

## వచ్చే పార్లమెంట్ ఎన్నికలపై దృష్టి పెట్టాలి: బీఎస్‌పీ

*హాలియా, ప్రభాతవార్త. జనవరి 9:*

వచ్చే పార్లమెంట్ ఎన్నికలపై దృష్టి పెట్టారని బహుజన సమాజ్ పార్టీ నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పోలేపల్లి రాజేష్ అన్నారు. మంగళవారం హాలియాలోని బీఎస్‌పీ



కార్యాలయంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ నాయకుల సమావేశంలో మాట్లాడారు. ఈసందర్భంగా మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై సమీక్ష నిర్వహించారు. నూతనంగా ఏర్పాటు అయిన కాంగ్రెస్ ప్రభుత్వం అరు గ్యారెంటీల విషయంలో ప్రతి అర్హుడికి గ్యారెంటీలు అమలు అయ్యే విధంగా వేగవంతమైన చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, అగ్రకుల పేదలు బహుజన వాదాన్ని బలపరిచే విధంగా క్షేత్ర స్థాయిలో సహాకరించాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు ముదిగొండ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాక్షుడు బత్తుల ప్రసాద్, కార్యదర్శి కుక్కముడి ముత్యాలు, మహిళా కన్వీనర్ బైరాగి విజయ, శివనాయక్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు దుస్తులు పంపిణి చేసిన సర్పంచ్

*గరిడేపల్లి,జనవరి 9 ప్రభాతవార్త*

విద్యార్థులు మంచి విద్యనభ్యసించి నేటి సమాజంలో ఉత్తమ పౌరులుగా ఎదగాలని లక్ష్మీపురం గ్రామసర్పంచు కు సుమ వెంకటమ్మశ్రీనివాసరెడ్డి కోరారు. మండలంలోని లక్ష్మీపురం ప్రాథమిక పాఠశాలలో సంక్రాంతి పండుగను పురస్క రించుకుని విద్యార్థులు నూతన దుస్తులు మంగళవారం పంపిణి చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడు తు ప్రభుత్వ పాఠశాలలో విద్య నభ్యసిస్తున్న విద్యార్థులందరు ప్రైవేటు విద్యార్థులకు ధీటుగా రాణించా లన్నారు. పో టి ప్రపంచంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు తన ప్రతిభను చాటేవిధంగా సిద్ధం కావాలన్నారు.విద్యార్థులలో దాగివున్న ప్రతిభను గుర్తించి ఉపాధ్యాయులు తగిన విధంగా నైపుణ్యతను పెంచే విధంగా ప్రత్యేక శ్రద్ధతో విద్యార్థులను తీర్చిదిద్దాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాబు నాయక్,



పి.అరుణ, ఆయాలు తదితరులు పా ల్గొన్నారు.

## పరిశ్రమ విస్తరణను నిలిపివేయాలి

*చిట్యాల, జనవరి 09, ప్రభాతవార్త:*

మండలంలోని వెలిమినేడు గ్రామంలో ఎంపిఎల్ పరిశ్రమ స్థాయిని పెంచడాన్ని నిలిపివేయాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని పరిశ్రమ స్థాయిని పెంచడాన్ని ఆపివేయాలని సిపిఐ చిట్యాల మండల కమిటి నాయకులు తహశీల్దార్ దశరథకు వినతి పత్రం విచారణను రద్దు చేయాలని వినతి ద్వారా కోరారు. ఈకార్యక్రమంలో ఎండి అక్బర్, ఎస్‌కె. షరీఫ్, బోలుగురి లింగయ్య, మేకల బిక్షం, గుండాల సత్తయ్య, దేవేందర్ తదితరులు ఉన్నారు.

## మోడల్‌స్కూల్‌లో 6వ తరగతికై ధరఖాస్తుల స్వీకరణ

*నెల్లికుదురు,జనవరి 9, ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని మోడల్‌స్కూల్‌లో 2024..25 విద్యాసంవత్సరానికిగాను 6వ తరగతికై అసక్తి కలిగిన విద్యార్థుల నుండి ప్రభుత్వం అన్‌లైన్ ధరఖాస్తుల స్వీకరిస్తున్నట్లు స్థానిక మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ....అన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకునుటగాను 12 జనవరి 2024 నుండి 22 ఫిబ్రవరి 2024 వరకు,తరగతులు 6 నుండి 10 వరకు. హల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకొవడానికి 6,7వ తరగతి నుండి 10వ తరగతి వరకు 01 ఏప్రిల్ 2024 నుండి, ప్రవేశ పరీక్ష తేది 07 ఏప్రిల్ 2024, సమయం 6వ తరగతికి ఉదయం 10 నుండి 12 గంటల వరకు,7నుండి 10వ తరగతి వరకు మధ్యాహ్నం 2గంటల నుండి సాయిత్రం 4గంటల వరకు పరీక్ష నిర్వహాణ మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో ఉంటుందన్నారు.ప్రస్తుతం 5వ తరగతి చదువుతున్న మండ లంలోని విద్యార్దిని,విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియో గించుకో వాలని,అదే విదంగా 7 నుండి 10వ తరగతికి మాత్రం భవిష్యత్‌లో ఎర్పడ బోయే ఖాళీల ఆధారంగా మాత్రమే భర్తిచేయడం జరుగుతుందని సూచించారు.

## అధికసాంద్రత ప్రతి సాగు మెళకువలు

*తరిగొప్పుల, జనవరి 9 ప్రభాతవార్త :*



ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఏరువాక కేంద్రం, యాదాద్రి భువనగిరి శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో అధిక సాంధ్రత ప్రతిసాగు అనే అంశంపై క్షేత్ర దినోత్సవాన్ని మండలకేంద్రంలో మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ బి.అనిల్‌కుమార్ మాట్లాడుతూ అధిక సాంద్రత ప్రతిసాగులో పాటించాల్సిన మెళకువలు ప్రాజెక్టు వివరాలు రైతులకు తెలిపారు. సేద్యవిభాగం శాస్త్రవేత్త మమత మాట్లాడుతూ పత్తిపంటలో యాజమాన్య పద్ధతి పురుగు ఉధృతిని నివారణ గురించి తెలియచేశారు. సుంకరి రాజు వ్యవసాయ క్షేత్రంలో పండించిన నూతన ప్రతిసాగుతో పొందిన లాభాలను వివరించారు. ఈకార్యక్రమంలో ప్రొఫెసర్ వేణు, నిహారిక, సుమలత, వ్యవసాయ విస్తరణ అధికారి జయశ్రీ, దేశ్‌పాండే ఫౌండేషనన ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గరిడేపల్లిలో రాములవారి అక్షింతలు పంపిణి

*గరిడేపల్లి,జనవరి 9 ప్రభాతవార్త*



మండల కేంద్రమైన గరిడేపల్లిలో రెండురోజులుగా ఇంటింటికి అయోధ్య రాములవారి అక్షింతలను పంపిణి చేస్తు న్నారు. అయోధ్య నుంచి వచ్చిన ఇంటింటికి అక్షింతలను అందచేసి అయోధ్యలో ఈనెల 22న రాములవారి ప్రతిష్టపై వివరిస్తున్నారు.అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను పూజలు చేసి వాటిని గ్రామంలో అందరికి పంపిణి చేస్తున్నారు. ఈనెల 22న సాయింత్రం హిందువలందరు తమ ఇంటిని అలంకరించుకుని ఇంటి ముందు వాకిట్లో ముగ్గులు వేసి అయిదు దీపాలను వెలిగి ంచాలని కోరారు.

## రైతు రుణమాఫీ అమలు చేయాలి

*చిట్యాల, జనవరి 09, ప్రభాతవార్త:*

ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ ప్రకారంగా 2లక్షల రూపాయల రుణమాఫీ చేసి ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటి రైతు హాజరై మాట్లాడారు. రైతుబంధు అమలుపరుస్తూ ధరణిలోనిలోపాలను సవరించి, రైతు రికార్డులలో ఎలాంటి తప్పులు లేకుండా సరిచేయాలని కోరారు. లడే రాములు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు ఐతరాజు నర్సింహ, చిట్యాల మాజీ సర్పంచ్ జిట్ట నగేష్, రైతు సంఘం మండల నాయకులు బొబ్బలి సుధాకర్‌రెడ్డి, అవిశెట్టి నర్సింహ్మ, శీలా రాజయ్య, రాములు తదితరులు ఉన్నారు.

### నర్సంపేట డివిజన్లోని విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో

# విద్యను అందించేందుకు కృషి చేస్తా



**-ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

**నర్సంపేట, జనవరి 9 ప్రభాతవార్త**

ఏబిఎస్ఎఫ్, డివైఎఫ్ఐ, ఎంఎస్ఎఫ్ సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం నర్సంపేట డివిజన్లోని ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ గురుకులాల లో గత 5 నెలల నుండి పెండింగ్‌లో ఉన్న మెస్ చార్జీలు,మరియు డివిజన్లోని గురుకులాల పాఠశాలలకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి దృష్టికి ఏబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్, డివైఎఫ్ఐ గడ్డమీది బాలకృష్ణ, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు చింతం సిద్దు తీసుకువెళ్లగా విద్యారంగ సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సానుకూలంగా స్పందించి నర్సంపేట డివిజన్ విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి విద్యార్థులకు నాణ్యతమైన విద్యతోపాటు, రుచికరమైన భోజనం, విద్యార్థి సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు ఏర్పాటు, క్రీడా ప్రారంభం ఏర్పాటకు కృషి చేస్తామని అన్నారు.

## ఎమ్మెల్యే దొంతిని మర్యాదపూర్వకంగా కలిసిన పాత్రికేయులు



**నల్లబెల్లి, జనవరి 9, ప్రభాతవార్త**

ఇటీవల గెలుపొందిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని నల్లబెల్లి మండల పాత్రికేయులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు మొక్కను బహూకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాట్లాడుతూ పాత్రికేయులు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారిధిలా ఉండి ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను వెలికితీసి వాటి పరిష్కారానికి కృషి చేయాలని ఆయన కోరారు. అనంతరం నల్లబెల్లి ప్రెస్‌క్లబ్ అద్యక్షుడు మిట్టగడపల సాంబయ్య, కార్యదర్శి సట్ల రమేష్‌గౌడ్ దొంతికి పూలకుండిని అందించారు. వీరి వెంట స్థానిక పాత్రికేయులు చిర్ర రమేష్, ముత్యాల రాజేందర్, తూముల శ్రీనివాస్, పెరుమాండ్ల రాజ్‌కుమార్, మొగిళి కుమారస్వామి, రామిని నాగరాజు, బిక్షపతి తదితరులు ఉన్నారు.

# అగ్ని ప్రమాదంలో దగ్ధమైన ఇల్లు..

**-బాధిత కుటుంబానికి 50కేజీల బియ్యం పంపిణీ**

**చిట్యాల, జనవరి 9, ప్రభాతవార్త**

మండలంలోని నైన్‌పాక గ్రామానికి చెందిన ఈర్ల అక్కమ్మ ఇల్లు ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో దగ్ధమైంది. గ్రామానికి చెందిన అక్కమ్మ దంపతులు ఇంట్లో నివసిస్తుండగా ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం సంభవించి ఇల్లు పూర్తిగా దగ్ధమైందని గ్రామస్థులు తెలిపారు. ఇంటి సమీపంలో ఉన్న పాడి గేదెలు సైతం ప్రమాదానికి గురై గాయపడినట్లు చెప్పారు. ఈసంఘటనలో రూ.40వేల నగదుతో పాటు రూ.1.20లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు బాధితురాలు తెలిపారు. విషయం తెలుసుకున్న రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ రాజు, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మీకాంత్, సర్పంచ్ భర్త ఐలయ్యలు బాధిత కుటుంబాన్ని పరామర్శించి 50కిలోల బియ్యాన్ని, నిత్యావసర సరుకులను అందజేశారు.



# వార్త క్యాలెండర్ అవిష్కరణ



**వెంకటాపురం(నూగూరు), జనవరి09,ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని స్దానిక పోలిస్‌స్టేషన్‌లోని సిఐ కార్యలయంలో వార్త నూతన సంవత్సర క్యాలెండర్‌ను సిఐ బండారి కుమార్ మంగళ వారం నాడు అవిష్కరించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ మంచి కథనాలతో పాటు సమాజంలో జరిగే విషయాలను పాఠకులకి అందిస్తు మంచి గుర్తింపు తెచ్చుకుంది అని సమాజంలో జరిగే అక్రమాలు వెలికితీయడంతోపాటు నిజాలను ఖచ్చితత్వంతో రాసే పాత్రికేయులు పత్రికార ంగంలో ఉంటేనే పత్రికలు మనుగడలో ఉం టాయి అని సమాజంలో జరిగే అస మాన తలు,రుగ్మతలను రూపుమాపే విధంగా పాత్రికేయ మిత్రులు వార్తలు రాయాలని అయన అకాంక్షించారు. ఈ అవిష్కరణ కార్యక్రమంలో ఎస్సైలు రేఖ అశోక్,కోప్పుల తిరుపతిరావు,వార్త ఆర్‌సి ఇంచార్జి షేక్ దావూద్,మండల రిపోర్టర్ జి,వికాస్ పాల్గోన్నారు.

## నేరాలు-దారుణాలు

### క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు




**దుగ్గొండి, జనవరి 9, ప్రభాతవార్త**

విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయని రోటరి క్లబ్ గవర్నర్ శంకర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రం ప్రాథమిక పాఠశాల సోమవారం రోటరి క్లబ్ వారి సౌజన్యంతో విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న పాఠశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటే ఉచిత విద్య, మధ్యాహ్న భోజనం, రవాణా సౌకర్యం ఉపకార వేతనం ప్రభుత్వం అందిస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసేవిధంగా ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. రోటరి క్లబ్ నిరుపేదలకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలు అందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నర్ కోటేశ్వర్‌రావు, రోటరి క్లబ్ మెంబర్ పిఆర్‌టియు మండల శాఖ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు సతీష్‌కుమార్, రాజమణి తదితరులు పాల్గొన్నారు.

### తాపీ మేస్త్రీ మృతి పట్ల విచారం



**చెన్నారావుపేట, జనవరి 9, ప్రభాతవార్త**

తాపీ మేస్త్రి అకాల మృతి పట్ల కాంగ్రెస్ నాయకులు విచారణ వ్యక్తం చేశారు.మండలంలోని పాత ముగ్ధుంపురం గ్రామానికి చెందిన తాపీ మేస్త్రి ములక తిరుపతి సోమవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందాడు.ఈ మేరకు కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అకాల మృతి పట్ల విచారణ వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో వీరస్వామి, మాజీ ఉప సర్పంచ్ కరుణాకర్, పోలిపల్లి భిక్షపతి, కట్లురి భార్గవ్, బొల్లం శ్రీను, రాజు, గాండ్ల రాజేందర్, కొరివి శివ తదితరులు పాల్గొన్నారు.

### జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్‌కు చాంపియన్షిప్ పోటీలకు మల్లంపల్లి విద్యార్థి ఎంపిక



**దుగ్గొండి, జనవరి 9, ప్రభాతవార్త**

మండలంలోని మల్లంపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థిని అనుముల కీర్ణణ జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ ఛాంపియన్ షిప్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భద్రమ్మ తెలిపారు. ఈ సందర్భంగా పీఈటీ వీరగోని స్వప్న మాట్లాడుతూ ఇటీవల నిర్మల్‌లో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 17 రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చారు. ఈ నెల 10 నుండి 15 వరకు రాజస్థాన్ రాష్ట్రంలోనే జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. కీర్తనకు ప్రయాణ ఖర్చుల నిమిత్తం ఇన్నర్ విల్‌క్లబ్ విజేత వరంగల్ ప్రెసిడెంట్ కే.విజయపాల్, వి.అరుణ, లలిత రూపాయలు 4వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చుక్క రమేష్, పాఠశాల చైర్మన్ ముప్పారపు జగదీశ్వర్, రఘునాథం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రెవెన్యూ ఎంప్లాయిస్ నూతన డైరీ ఆవిష్కరణ



**కాటారం, జనవరి 9, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర సంఘం నూతన డైరీ ఆవిష్కరణ కార్యక్రమంను హైదరాబాద్‌లో మంగళవారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా ట్రెసా సంఘం అధ్యక్షులు టి.శ్రీనివాస రావు, తహశీల్దార్ కార్యాలయంలో మరియు ప్రధాన కార్యదర్శి యండి ఇక్బాల్ తమవీల్దార్‌లు బదిలీపై వెళ్లిన ందున అధ్యక్ష, కార్యదర్శి పదవులు ఖాళీ ఏర్పడినందున ట్రెసా రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా ట్రెసా అడ్‌హాక్ కమిటీ అధ్యక్షులుగా కాటారం నాయబ్ తాసీల్దార్ మార్క రామ్మోహన్, ప్రధాన కార్యదర్శిగా నాయబ్ తాసీల్దార్ ఎండి అబ్దుల్ రజాక్‌ని నియమించినట్లు తెలిపారు. నేటి నుండి జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ యొక్క కార్యక్రమాలు వీరి ఆధ్వర్యంలో జరుగనున్నట్లు తెలిపారు.

# టాటా మ్యాజిక్, టూవీలర్ దగ్ధం



**రేగొండ, జనవరి 9, ప్రభాతవార్త**

మండలంలోని గుడపల్లి గ్రామంకు చెందిన బైకాని రాజేందర్‌కు చెందిన ద్విచక్ర వాహనానికి, టాటా మ్యాజిక్ వాహనానికి అదే గ్రామానికి చెందిన శ్రీధర్ అనే వ్యక్తి నిప్పు అంటించాడు. ఈవిషయంపై రాజేందర్ పోలీస్ స్టేషన్‌లో అనుమానితుడైన లింగంపల్లి శ్రీధర్‌పై ఫిర్యాదు చేశాడు. లింగంపల్లి శ్రీధర్ పాతకక్షలు మనసులో పెట్టుకోని రాజేందర్ ఇంటిలోకి వెళ్లి ఫర్నీచర్ ధ్వంసం చేసి ఇంటి ముందు ఉన్న ఫల్సర్ బైక్, టాటా మ్యాజిక్ వాహనానికి నిప్పంటించడతంఓ అవిపూర్తిగా దగ్ధమయ్యాయని బాధితులు తెలిపారు. ఈ విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో రాజేశ్వరరావు తండ్రి మల్లయ్య ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ ఓంపాల్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. వాహనాల విలువ సుమారు మూడు లక్షలు ఉంటేందని బాధితులు తెలిపారు.

# వాజేడులో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ విస్తృత పర్యటన



**వాజేడు ప్రభాతవార్త:**

ములుగు జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పీ.శ్రీజ వాజేడు మండలంలో సోమవారం విస్తృత పర్యటన చేశారు. ముందుగా కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలను, జెడ్పిహెచ్ఎస్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఉపాధ్యాయుల హాజరు పట్టిక, వంటగది, స్టోర్ రూమ్ పరిశీలించారు. పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఉపాధ్యాయులను, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. కేంద్రంలోని సిబ్బంది హాజరు పట్టిక, రికార్డ్స్, స్టోర్ రూమ్, ఆశ వర్కర్స్ డ్యూటీ చార్ట్ పరిశీలించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆశ వర్కర్స్‌తో అదనపు కలెక్టర్ మాట్లాడారు. మదర్ అండ్ చైల్డ్ హెల్త్ కార్డ్ ఎలా ఉపయోగించాలనే విషయంపై ఆశ కార్యకర్తలకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ మధుకర్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న వారికి అండగా..

**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ**

మనం చాలా వాట్సాప్ గ్రూప్ చూస్తూ ఉంటాం.. కానీ సేవ చేస్తానికే వాట్సాప్ గ్రూప్ ఉంది మీకు తెలుసా..! అవును ఇది 200 సేవ సైన్యం. నల్లగొండ జిల్లా నకిరేకల్‌కి చెందిన బ్రహ్మదేవర నరేష్, కర్ణాటి నరేష్ ఇద్దరు మిత్రులు 2018 నవంబర్ 8న లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్‌ని స్థాపించారు. బ్రహ్మదేవర నరేష్ యంయస్సీ, బిఇడి పూర్తి చేసి ఉపాధి హామీ పథకంలో కేతేపల్లి టెక్నికల్ అసిస్టెంట్‌గా, కర్ణాటి నరేష్ యంఎస్సీ (కెమిస్ట్రీ), పూర్తిచేసి ఎబిస్ ఎక్స్‌పోర్ట్సు ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌లో లైన్ సూపర్వైజర్‌గా విధులు నిర్వహిస్తూ ఖాళీ సమయం దొరికితే చాలు సేవలు అందిస్తున్నారు. గత 5సం.లుగా ప్రతి ఆదివారం, సెలవు రోజులు మొత్తం సేవకే వినియోగిస్తున్నారు. తొలుత లిటిల్ సోల్జర్స్ ట్యూషన్ పాయింట్ ఏర్పాటు చేసి వచ్చిన డబ్బులతో సేవా కార్యక్రమాలు అందించారు. మొదట ట్యూషన్ పాయింట్ వచ్చిన డబ్బులతో, మరి కొంత దాతల సహాయంతో వాళ్ళ మిత్రుని వాళ్ల కొడుకు యొక్క గుండె ఆపరేషన్‌కి 60,000 ఆర్థిక సహాయం అందించారు. ఆతర్వాత కరోనా క్లిష్ట సమయంలో ట్యూషన్ పాయింట్ తీసివేయడంతో సేవలు ఎలా కొనసాగించాలని అనుకున్న వీరికి ఒక వినూత్న ఆలోచన వచ్చింది.

**ఇరువురితో మొదలై....**

వీరిద్దరూ కలిసి ఒక లిటిల్ సోల్జర్స్ జీ 200రూ. వాట్సప్ గ్రూప్‌ని ఏర్పాటుచేశారు. ఇద్దరితో ప్రారంభమైన ఈ వాట్సప్ గ్రూపు ఫౌండేషన్ సేవల్ని చూసి దిన దినాభివృద్ధి చెందుతూ ఇప్పుడు 20314 సభ్యులకు చేరింది. అందరూ గత మూడు సంవత్సరాలుగా ప్రతి ఒక్కరు ప్రతి నెల 200 రూపాయలు జమ చేస్తూ వచ్చిన డబ్బులతో కష్టాలు ఉన్న వారినీ ఆదుకుంటున్నారు. ఇదిచూసి అందరు కూడా 200 చిన్న అమౌంట్ కావడంతో ఈవాట్సప్ గ్రూప్‌లో చేరుతున్నారు. కుల, మతాలకతీతంగా అందరూ బాగుండాలి - అందులో మనం ఉండాలి అనే మంచి ఉద్దేశంతో లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్‌వారు ఏర్పాటు చేసిన ఈ లిటిల్ సోల్జర్స్ 200 రూ. వాట్సాప్ గ్రూప్ ఎందరినో ఆదుకుంటుంది. ఈ యువకులు చేస్తున్న సేవల్ని అందరూ ప్రశంసిస్తున్నారు, వీరు అందరి అభిమానాన్ని చూరకుంటున్నారు, ఈ గ్రూపు ద్వారా ఇప్పటివరకు 100 మంది బాధితులకు 15 లక్షల పైగా వైద్యానికి ఆర్థిక సాయం, 200 కుటుంబాలకు పైగా బొబ్బ్నమని బరోసా ఇస్తు, వారిలో ధైర్యాన్ని, ఆత్మస్థై రు. ఆకలితో ఎవరు అలమటించకూడదని కష్టాలలో ఉన్నవారికి బియ్యం, నిత్యవసరాలు అందిస్తూ ఉన్నారు.




## అయ్యప్ప ఆలయంలో కొనసాగుతున్న సామూహిక భిక్షలు



**కాటారం, జనవరి 9, ప్రభాతవార్త**

కాటారం మండలకేంద్రంలోని శ్రీ ఆనంద ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయంలో అయ్యప్ప మాలధరణ స్వాముల సామూహిక భిక్షలు కొనసాగుతున్నాయని ఆలయ వ్యవస్థాపకులు బచ్చు అశోక్ గుప్తా తెలిపారు. మంగళవారం స్వాములకు కాటారం సాక్షి పత్రిక ఆర్సీ ఇంచార్జ్ చీర్ల శ్రవణ్ రెడ్డి దంపతులు స్వాములకు అన్నదానం ఏర్పాటు చేసి భోజనాన్ని వడ్డించారు. అంతకముందు ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి వేడుకున్నారు. అయ్యప్ప మాలధారణ స్వాములకు అన్నదానం చేయడం ఎంతో పుణ్యముగా భావిస్తున్నానని, తోటి వారితో సోదర భావంతో మెలిగి ప్రేమ, దయ, మానవత్వం కలిగి ఉండడం అయ్యప్ప మాలధారణ ముఖ్య ఉద్దేశ్యమని, ప్రతి ఏటా అయ్యప్ప దీక్షపరులకు అన్నదానం ఏర్పాటు చేస్తామని చీర్ల శ్రవణ్ రెడ్డి తెలిపారు.

## త్వరితగతిన ఆధారాలతో ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

**-కంప్యూటీకరణ ప్రక్రియను పరిశీలించిన అధికారులు**



**కాటారం, జనవరి 9, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన గ్యారంటీల కార్యక్రమానికి ప్రజలు చేసుకునన దరఖాస్తుల కంప్యూటరీకరణ ప్రక్రియను రోజువారిలో భాగంగా మంగళవారం మండలంలోని కొత్తపల్లి, అంకూషాపూర్ గ్రామాలతో పాటు మండలకేంద్రంలోని మండల విద్యావనరుల కేంద్రం, యంపిడిఓ కార్యాలయాల్లో డాటా ఎంట్రీ చేస్తున్న తీరును యంపిడిఓ మాలోతు శంకర్ నాయక్, యంపిఓ రామిరెడ్డి ఉపేంద్రయ్యలు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ఆయా కేంద్రాల నిర్వాహకులు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## ఎంపిఎల్ పరిశ్రమ విస్తరణను నిలిపివేయాలి

**చిట్యాల రూరల్, జనవరి 09, ప్రభాతవార్త:**

చిట్యాల మండలం వెలిమినేడు గ్రామ పరిధిలోని ఎంపిఎల్ స్టీల్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ స్పాంజ్, ఐరన్ పరిశ్రమ విస్తరణను వెంటనే నిలిపివేయాలని కోరుతూ ఆ గ్రామానికి చెందిన పలువురు యువకులు మంగళవారం జిల్లా కలెక్టర్, ఆర్‌డ తీవ్ర అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని, కాలుష్యకారక ఎంపిఎల్ పరిశ్రమ విస్తరణకు అనుమతులు ఇవ్వవద్దని వినతిపత్రంలో పేర్కొన్నారు.

# ప్రభుత్వ భూములను కాపాడండి

**-ప్రజావాణిలో విననవించుకున్న ఎల్లాపూర్ జేపీసీ**

**హసన్ పర్తి, ప్రభాతవార్త:** గ్రేటర్ వరంగల్ పరిధిలోని 56వ డివిజన్ ఎల్లాపూర్ గ్రామ శివారులో ఉన్న ప్రభుత్వ భూములు ఏదేచ్ఛగా కబ్జాకు గురికాబడుతున్నాయని గ్రామ జేఏసీ నాయకులు అనేక సందర్భాల్లో సంబంధిత అధికారులకు విన్నవించుకున్నప్పటికీ ఫలితం లేకుండా పోయింది. గ్రామంలో పూర్వకాలంలో దానం చేసిన భూమిని సైతం కొంతమంది గ్రామ అవసరాలకు లేకుండా మింగేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎలాగైనా ప్రజా అవసరాలకు ఉపయోగపడే నిర్మాణాలను చేపట్టి ప్రభుత్వ భూములను రక్షించుకోవాలని దృఢ సంకల్పంతో జేఏసీ నాయకులు మంగళవారం హైదరాబాద్‌లో నిర్వహించబడుతున్న ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని సీఎం రేవంత్ రెడ్డికి వినతిపత్రాలను సమర్పించారు. వీరు సమర్పించిన వినతిపత్రంలో గ్రామంలో నిర్మించబడుతున్న నూతన ప్రాథమిక హెల్ప్ సెంటర్ నాణ్యత లోపాలను ఎత్తిచూపుతో సదరు సదరు కాంట్రాక్టర్‌ను మందలించి నాణ్యతతో కూడిన నిర్మాణం చేపట్టాలని సూచించారు. అదేవిధంగా అంబేద్కర్ భవన నిర్మాణానికి కేటాయించిన భూమిని గ్రామానికి అప్పగించాలని సూచించారు. గ్రామానికి చెందిన ఓ దయామయుడు దానం చేసిన భూమిని గత ప్రభుత్వంలోని కొంతమంది ప్రజాప్రతినిధులు కబ్జా చేయుటకు ప్రయత్నించి, ఆ ప్రయత్నాన్ని ఇప్పటికే కొనసాగిస్తున్నారని, వాటికి అడ్డుకట్టలు వేసి ఆ భూమిని గ్రామస్తులకు అప్పగించాలని విన్నవించుకున్నారు. గ్రామంలో ముదిరాజులు లేనప్పటికీ రెండు చెరువులు ఇతర గ్రామాల్లోని ముదిరాజుల ఆధీనంలో ఉన్నాయి. వాటిని ఎల్లాపూర్



గ్రామంలోని నిరుద్యోగ యువకులకు కేటాయించి చేపల పెంపకమును నిర్వహించుకోనుటకు సహకరించాలని కోరారు. హైదరాబాద్ ప్రజావాణిలో వినతిపత్రం ఇచ్చిన వారిలో జేఏసీ కన్వీనర్ దుర్గాప్రసాద్, ప్రధాన కార్యదర్శి బుచ్చి రాములు, ఉపాధ్యక్షుడు రాజ మౌళి, సహాయ కార్యదర్శి షేక్ బాబు, కోశాధికారి మధుసూదన్ రెడ్డి, నాగరాజు, సభ్యులు ఉన్నారు.

# కాంగ్రెస్ నాయకులను విమర్శించే స్థాయి బీఆర్ఎస్ నాయకులకు లేదు

**-యూత్‌కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బనుక శివరాజ్‌యాదవ్**



**జనగామ టౌన్, జనవరి 9 ప్రభాతవార్త :** కాంగ్రెస్‌పార్టీ నాయకులను విమర్శించే స్థాయి బీఆర్ఎస్ పార్టీ నాయకులకు లేదని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బనుక శివరాజ్‌యాదవ్ మంగళవారం ఒక ప్రకటనలో విమర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే నీళ్ళు, నిధులు, నియామకాలు వస్తాయన్న ఆలోచనలో తెలంగాణ సమాజం బీఆర్ఎస్‌ను గతంలో అధికారంలోకి తీసుకొస్తే గతంలో ఇచ్చిన హామీలు తుంగలో తొక్కి ఫోర్ట్వంటి మాటలు మాట్లాడే వారు కాంగ్రెస్‌పార్టీ మీద, కాంగ్రెస్‌పార్టీ నాయకులపై విమర్శలు చేయడం సరికాదన్నారు. కేటీఆర్ సిరిసిల్ల నియోజకవర్గంలో ఇచ్చిన హామీలు ఎన్ని నెరవేర్చావో ఒక్కసారి ఆత్మవిమర్శ చేసుకోవాలని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ముప్పైరోజులు కూడా కాకముందే ముప్పైసార్లు విమర్శలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులకు స్థాయిలేదని, కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన ముప్పైరోజులు కాకముందే రెండు గ్యారంటీలు అమలు చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని గుర్తుంచుకోవాలన్నారు. కాంగ్రెస్‌పార్టీ ప్రజా పాలన ద్వారా ప్రతీ ఒక్క పేద కుటుంబాలకు అండగా నిలిచి ఆరు గ్యారంటీలు అందించే పార్టీ అంటే అది కేవలం కాంగ్రెస్‌పార్టీతోనే సాధ్యమని బీఆర్ఎస్ నాయకులు మరోసారి గుర్తుంచుకోవాలన్నారు. రానున్న రోజుల్లో ఒక్క బీఆర్ఎస్ నాకులు కాంగ్రెస్ పార్టీని కానీ నాయకులను కానీ విమర్శిస్తే ప్రజాక్షేత్రంలో రానున్న ఎన్నికల్లో మళ్లీ ఓటమి తప్పదని ఎద్దేవా చేశారు.

# హనుమకొండ జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా అజిత్ ఖాన్‌కి వీడ్కోలు

**ప్రభాతవార్త-సుబేదారి:** హనుమకొండ నందు గల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ అజీజ్ ఖాన్ వీడ్కోల్ మరియు అభినందన సభ మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శేశిజా దేవి మాట్లాడుతూ చైర్మన్ పదవీ కాలములో జిల్లా గ్రంథాలయ సంస్థ అత్యున్నత స్థానానికి మరియు అభివృద్ధికి ఎనలేని సేవా కార్యక్రమాలు చేపట్టారు. వారి సేవలు గ్రంథాలయ సంస్థ ఉద్యోగులకు, గ్రంథాలయ సంస్థ పాఠకులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయన్నారు. చైర్మన్ మునుముందు మంచి పదవుల్లో ఆధిరోహిస్తారని తెలిపారు. ఈ సమావేశంలో నెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు కందుల సృజన్ కాంత్, రామప్ప అకాడమీ చైర్మన్ చెంద్రమోహన్ గౌడ్, డిప్యూటీ లైబ్రరీయన్ కరుణాకుమారి, జూనియర్ అసిస్టెంట్ సంతోష్, కుమారస్వామి, గ్రేడ్-2 లైబ్రరీయన్ మల్సూర్, గ్రేట్-3 లైబ్రరీయన్ పురుషోత్తం రాజు, రాజేశ్, హనుమకొండ జిల్లా



గ్రంథాలయ శాఖ గ్రంధా పాలకులు, జిల్లా గ్రంథాల సంస్థ సిబ్బంది, గ్రంథపాఠకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి అయోధ్య రాముని పవిత్ర అక్షింతలు

**పరకాల, జనవరి 9,ప్రభాతవార్త**



శ్రీరాముల వారికి పూజలు చేసిన అక్షింతలను శాయంపేట, ఆరెపల్లి గ్రామంలో మండల సంయోజక్ గిద్దమారి సురేష్ ఆధ్వర్యంలో భారతీయ కిసాన్ సాంగ్ జిల్లా అధ్యక్షులు లెక్కల జలంధర్ రెడ్డి లక్ష్మి, శ్రీరాముని తీర్థట్రస్టు వరంగల్ జిల్ల సాహసంయోజక్ ఆర్ఎల్‌కె ప్రసాద్‌లు మంగళవారం ఇంటింటికి వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామ జన్మభూమి ఉత్తర ప్రదేశ్‌లోని అయోధ్యలో రామ యందిర నిర్మాణం కోట్లాది హిందువుల కల అని అన్నారు. శ్రీరామ అక్షింతలు నెత్తిపై చల్లుకొని స్వామి వారి ఆశీర్వాదం తీసుకోవాలనిఅన్నారు. ప్రాణ ప్రతిష్ట జరిగిన రోజు రాత్రి ప్రతి ఇంటిముందు 5 దీపాలను వెలిగించి పండుగ చేసుకోవాలని కోరారు. దేశవ్యాప్తంగా ఉన్న హిందువులు మాత్రమే కాకుండా ప్రపంచ నలుమూలలలో ఉన్న హిందువులందరూ 500 సంవత్సరాల నాటి కల నెరవేరబోతున్నటువంటి శుభ తరుణం ఈ నెల 22వ తేదీ రోజు అయోధ్య శ్రీరాముల వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఆరుట్ల కృష్ణమాచార్యులు, ఆలయ కమిటీ చైర్మన్ సామల భిక్షపతి, మాజీ సర్పంచ్ వల్పదాస్ చంద్రమౌళి, గ్రామ సంయోజక్ కడారి చంద్రమౌళి, సాహసంయోజక్ కానుగుల నాగరాజు, బాసని విద్యాసాగర్, వనం దేవరాజ్, నామని శివ, ఉప్పుల రాజు, మోరి రంజిత్, వడ్డేపల్లి శ్రీనివాస్, కుమారస్వామి, కందగట్ల బత్తుల రవి, బత్తుల రాజేష్, బూర రాము, నడిగొట్లు అశ్విత్, ఆన్‌కారి శివ లావణ్య, వెంకన్న, మామిడి భరత్, రాకేష్, పాడి సమ్మిరెడ్డి, దుంపల నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ హఠాత్ మరణం

**భీమదేవరపల్లి ప్రభాతవార్త:**



రంగయ్యవల్లిలో కానిస్టేబుల్ గుండె పోటుతో మృతి చెందాడు. రంగయ్యపల్లి గ్రామానికి చెందిన గొంగళ్ల మల్లయ్య కుమారుడైన గొంగళ్ల యుగేందర్ ఎనిమిదో బెటాలియన్ టిఎస్పిఎస్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తించుగా ఈనెల 6న స్వగ్రామం రాగా 8న సాయంత్రం చాతి నొప్పి వస్తుందని తండ్రితో చెప్పి తన రూములో నిద్రించగా ఉదయం హైదరాబాద్ విధులకు పోవుటకు తన తండ్రి మల్లయ్య లేపగా తన కొడుకు మరణించాడు గుర్తించాడు అని కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయడంతో వంగర ఎస్సై వెంకటేశ్వర్లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




# హాస్టల్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆచార్య పి.శ్రీనివాసరావు

**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 9 ప్రభాతవార్త :**



కేయూ నూతన హాస్టల్స్ డైరెక్టర్‌గా ప్రొఫెసర్ పెదమల్ల శ్రీనివాసరావు బాధ్యతల స్వీకరణ మంగళవారం రోజున కేయూ విశ్వవిద్యాలయ నూతన హాస్టల్స్ డైరెక్టర్‌గా ప్రభుత్వ పాలన, మానవ వనరుల విభాగం అధిపతి ప్రొ.పెద్దమల్ల శ్రీనివాసరావు ప్రస్తుత సంచాలకులు ప్రొ.వై.వెంకయ్య నుంచి బాధ్యతలు స్వీకరించారు. ఆచార్య మనోహర్ ఆచార్య రామచంనరదం, ఆచార్య కనకరత్నం డాక్టర్ చిలువేరు రాజ్‌కుమార్, డాక్టర్‌శ్రీధర్‌కుమార్ లోధ్, డాక్టర్ మధుకర్, డాక్టర్ ఎర్రబొజ్జు రమేష్, డాక్టర్ పుల్ల శ్రీనివాస్, డాక్టర్ ఎఫ్రైమ్‌రాజ్ పలువురు బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ప్రొఫెసర్ శ్రీనివాసరావుకు తమ శుభాకాంక్షలు తెలియచేశారు.

# ఆచార్యశ్రీనివాసరావుకు అభినందనలు

**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 9 ప్రభాతవార్త :**



యూనివర్శిటీ హాస్టల్ డైరెక్టర్ ప్రొఫెసర్ శ్రీనివాసరావుకు అభినందనలు తెలియచేస్తున్న కాకతీయ యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం అధ్యక్షులు డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోధ్, డాక్టర్ చిలువేరు రాజ్‌కుమార్, డాక్టర్ చీకటి శ్రీనివాస్, డాక్టర్ మధుకర్, డాక్టర్ ఎర్రబొజ్జు రమేష్,డాక్టర్ వేణు, డాక్టర్ గడ్డం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎస్ విద్యార్థి ఉత్తమ ప్రతిభ

**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 9 ప్రభాతవార్త :**



నేషనల్ ఇంటిగ్రేటెడ్ క్యాంప్‌లో భాగంగా ఆర్ట్స్ కళాశాలకు చెందిన విద్యార్థి విఘ్నేష్ ఎంపిక కావడం జరిగింది. ఈ ఇంటిగ్రేటెడ్ క్యాంప్‌ను పదిరోజులపాటు హిమాచల్ ప్రదేశ్, ధర్మశాలలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ట్రెక్కింగ్, రాక్ క్లైమ్బింగ్, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని బహుమతిని పొందడం జరిగింది. అందులో భాగంగా మంగళవారం యూనివర్శిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బన్న ఐలయ్య, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ హనుమంతు అలాగే ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు అభినందనలు తెలిపారు.

# క్రికెట్ టోర్నమెంట్స్ ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**కరీంబాద్, జనవరి 9, ప్రభాతవార్త**



ఖిలా వరంగల్ క్రీడా మైదానంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్స్ ముఖ్య అతిథి కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ టోర్నమెంట్ స్పాన్సర్ మేరుగు అశోక్ మరియు గడ్డం రవి, బేర కిషన్, 35వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేణిగుంట్ల శివకుమార్, అంకం సత్యం, యువ నాయకులు నాగుల రవి సాగర్, సుంచు శ్రవణ్, సాయిరాం, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ బిజెపి లోక్ సభ పొలిటికల్ ఇంచార్జీగా గరికపాటి

**ములుగు ప్రాంతంలో గరికపాటి మార్కు**

**టిడిపి నుండి బిజెపి వరకు కొనసాగిన ప్రస్థానం**

**ఉత్సాహంలో ములుగు బిజెపి నాయకులు, కార్యకర్తలు**

**హర్షం వ్యక్తం చేసిన బిజెపి జిల్లా అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి**

**రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అజ్మీర కృష్ణవేణి నాయక్**

**భూక్య రాజు నాయక్, సిరికొండ బలరాం, భూక్య జవహర్ లాల్**

**పోరిక ఉత్తం కుమార్, కారుపోతుల యాదగిరి గౌడ్**



**ములుగు, జనవరి 9, ప్రభాతవార్త :**
త్వరలో జరుగనున్న లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ మహబూబాబాద్ ఎంపీ పొలిటికల్ ఇంచార్జీగా బిజెపి రాష్ట్ర నాయకులు గరికపాటి మోహన్ రావును ఖరారు చేసింది. మార్చి లేదా ఎప్రిల్ నెలలో ఎంపీ ఎన్నికలు జరుగనున్న క్రమంలో బిజెపి 17 లోక్ సభ స్థానాలకు పొలిటికల్ ఇంచార్జీలను ప్రకటించింది. అందులో భాగంగానే మహబూబాబాద్ పార్లమెంట్ స్థానానికి బిజెపి రాష్ట్ర నాయకుడైన గరికపాటి మోహన్ రావును ఇంచార్జీగా ప్రకటిస్తూ ప్రకటన విడుదల చేసింది. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ మాత్రం రాష్ట్రంలోని 17 లోక్ సభ స్థానాలకు ఇంచారీ జలను ఖరారు చేసింది. మహబూబాబాద్ ఎంపీ పొలిటికల్ ఇంచార్జీగా గరికపాటి మోహన్ రావును నిర్ణయించింది. దీనితో ములుగు జిల్లా బిజెపి నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధుల్లో సంతోషం నెలకొంది. ఏపి రేయాన్స్ ఫ్యాక్టరీ కాంట్రాక్టర్‌గా ములుగు ప్రాంతంలో ప్రస్థానం మొదలు పెట్టిన ఆయన రాజకీయాలలో ప్రవేశించి టిడిపిలో అంచలంచెలుగా ఎదిగారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావుతో పాటు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకు సైతం ఆయన అత్యంత సన్నిహితుడిగా ఉన్నాడు. తెలుగు దేశం పార్టీ నుండి ఆయన రాజ్యసభ సభ్యుడిగా ఎంపికై కొనసాగాడు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రెండు రాష్ట్రాలుగా విడిపోవడంతో తెలంగాణలో తెలుగు దేశం పార్టీ కనుమరుగైంది. దీనితో గరికపాటి మోహన్ రావు కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీలో చేరారు. బిజెపి పార్టీలో కీలక నేతగా ఎదిగిన మోహన్ రావు ములుగు ప్రాంతంతో పాటు మహబూబాబాద్ ఏరియాలో మంచి పట్టుంది. టిడిపి, బిజెపి పార్టీలతోనే గాక బిఆర్ఎస్, కాంగ్రేస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో సైతం ఆయనకు పరిచయాలు ఉన్నాయి. ములుగు జిల్లా బిజెపి పార్టీ తరపున ఆయన గత కొన్నేళ్లుగా కార్యకర్తలకు, నాయకులకు అందుబాటులో ఉంటూ పార్టీ పటిష్టతకు పాటుపడ్డాడు. గతంలో అసెంబ్లీ ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో బిజెపి అభ్యర్థులకు అండగా ఉంటూ వారి గెలుపు కోసం అండగా నిలిచారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ములుగు నియోజకవర్గ అభ్యర్థిగా బరిలో నిలిచిన డా. అజ్మీర ప్రహ్లాద్ అభ్యర్థిత్వం ఖరారు చేయడంతో పాటు ఆయన గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు. మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జీగా గరికపాటి మోహన్ రావును నియమిస్తే ఎలాగైనా ఎంపీ స్థానాన్ని బిజెపి కైవసం చేసుకునే అవకాశం ఉంటుందని ఆయనను నియమించినట్లు తెలుస్తుంది. మహబూబాబాద్ పార్లమెంట్ ఇంచార్జీగా గరికపాటి మోహన్ రావును నియమించడం పట్ల బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అజ్మీర క్రిష్ణవేణి నాయక్, ములుగు జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్ రెడ్డి, ములుగు నియోజకవర్గ కన్వీనర్ సిరికొండ బలరాం, బిజెపి జిల్లా నాయకులు, మాజీ మంత్రి కుమారులు పోరిక ఉత్తమ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య జవహర్ లాల్, బిజెపి పాలసీ అండ్ రీసెర్చ్ తెలంగాణ ఇంచార్జీ భూక్య రాజు నాయక్, బిజెపి వెంకటాపూర్ మండల అధ్యక్షులు కారుపోతుల యాదగిరి, ప్రధాన కార్యదర్శి గూడెపు సంతోష్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# మేడారం ఇంగ్లీష్ మీడియం విద్యార్థులకు బంగారు పథకాలు

**-సూర్యషోటోకాన్ అకాడమీ ఆధ్వర్యంలో కరాటే పోటీలు**

**-తెలంగాణ ప్రాంతంలోని 33 జిల్లాలకు చెందిన విద్యార్థులు హాజరు**

**-విద్యార్థులకు తండా హనుమంతరావు కో.ఆర్డినేటర్ శిక్షణ**

**-పోలీసు అకాడమీ డైరెక్టర్ రాష్ట్ర కోచ్ పాయం సురేష్ శిక్షణ కేంద్రాల ద్వారా నిర్వహణ**



**మేడారం, ప్రభాతవార్త :**
గిరిజన బాలికలు విద్యతో పాటుగా కరాటే పోటీల్లో రాణిస్తూ ఆరోగ్యంగా ఎదుగుతున్నారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ చాటి బంగారు పథకాలు సాదించారు. ఇటీవల హైద్రాబాద్‌లో నిర్వహించిన పంచ్ సంస్థ నిర్వహించిన ఈ పోటీల్లో సూర్య అకాడమీ షోటోకాన్ కరాటే పోటీల్లో మేడారం బాలికలు తమ సత్తా చాటారు. తెలంగాణ జిల్లాల్లోని అన్ని పాఠశాలలకు చెందిన బాలికలు ఈ పోటీల్లో పాల్గొన్నారు. 33 జిల్లాల నుండి అన్ని ఆశ్రమ స్కూల్స్, ప్రైవేటు హై స్కూల్‌లు విద్యార్థులు హాజరయ్యారు. రాష్ట్ర పోలీసు అకాడమీ డైరెక్టర్ కోచ్ పాయం సురేష్ తన శిక్షణ కేంద్రాల ద్వారా శిక్షణ ఇస్తూ వేలాదిమంది బాలికలు ఆరోగ్యంగా ఎదిగేందుకు దోహదపడుతున్నారు. చందా మనుమంతరావు ఇన్స్‌ట్రక్టర్ సూచనలతో విద్యార్థులు ఎంతో మెరుగైన ప్రతిభ పోటీలను నేర్చుకుంటున్నారు. మేడారం విద్యార్థులు కరాటే పోటీల్లో బంగారు పథకాలు సాధించడం ఇది రెండవ సారి అని తెలిపారు. మేడారం ఇంగ్లీష్ మీడియం కీర్తి ప్రతిష్టలు రాష్ట్రం నలుమూలల నుండే కాకుండా దేశవ్యాప్తంగా చాటిచెప్పారు. ఇంకా ఐటిడిఏ ఆధ్వర్యంలో నడుస్తున్న ఆశ్రమ పాఠశాలల విద్యార్థులు సూర్య అకాడమీ షోటోకాన్ కరాటి శిక్షణ పొంది ప్రతిభ పోటీల్లో పాల్గొని పథకాలు సాదించాలని కోరుతున్నారు. అంతేకాకుండా చిన్నబోయిన పల్లి ఆశ్రమ స్కూల్ విద్యార్థులు కూడా ఈ శిక్షణలు పొంది కరాటే పోటీల్లో పాల్గొనాలని, అందుకోసం ఆ ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు చొరవ చూపాలని గిరిజన ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.

## దుర్గం మల్లయ్య వెల్ఫేర్ సొసైటీ క్యాలెండర్ ఆవిష్కరణ

**పాఠకులకు అందించిన వ్యవస్థాపకులు దుర్గం సూరయ్య**

**గతంలో గ్రంథాలయానికి కుర్చీలు, పుస్తకాలు అందజేత**



**ములుగు, జనవరి 9, ప్రభాతవార్త**
ములుగు జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయంలో లైబ్రేరియన్ సమ్మక్క ఆధ్వర్యంలో మంగళవారం దుర్గం మల్లయ్య వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు దుర్గం సూరయ్య తన తండ్రి దుర్గం మల్లయ్య స్మారకార్థం రూపొందించిన 2024 సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. గ్రంథాలయంలోని పాఠకులకు క్యాలెండర్‌ను పంపిణీ చేశారు. గతంలో సూరయ్య సార్ తన సొసైటీ ఆధ్వర్యంలో కుర్చీలు, ప్యాడ్‌లు, పుస్తకాలను గ్రంథాలయానికి అందజే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి స్మారకార్థం గత కొన్నేళ్లుగా పలు సామాజిక కార్యక్రమాలను చేపడుతున్నానని తెలిపారు. నిరుపేదల కోసం నల్లగుంటలో గంజి కేంద్రం ఏర్పాటు చేశానని, నిరుపేద విద్యార్థులకు ఇంగ్లీషు గ్రామర్ పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

## సీతక్క గెలుపు పట్ల తిరుపతిలో పూజలు

**మొక్కులు సమర్పించిన జంగా సంతోష్ రెడ్డి**



**వెంకటాపూర్, జనవరి 9, ప్రభాతవార్త :**
మంత్రి సీతక్క గెలుపు పట్ల వెంకటాపూర్ మండలం బూర్గుపేట గ్రామానికి చెందిన కాంగ్రేస్ సోషల్ మీడియా ఇంచార్జీ జంగా సంతోష్ రెడ్డి తిరుపతిలో వెంకటేశ్వర స్వామికి మంగళవారం మొక్కులు చెల్లించుకున్నారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుపొందిన నేపథ్యంలో ఆయన మొక్కులు సమర్పించారు. అదే విధంగా రాష్ట్రంలో కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే తిరుమల తిరుపతి దేవస్థానం చేరుకొని వెంకటేశ్వర స్వామికి తలనీలాలు ఇస్తామని ఎన్నికల ముందు వాగ్ధానం చేశానని సంతోష్ రెడ్డి ప్రభాతవార్తకు తెలిపారు. సీతక్క గెలుపు కోసం కీలక పాత్ర పోషించినందుకు చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు. అంతె కాకుండా వేములవాడ, కొండగట్టుకు సైతం వెళ్లి మొక్కులు చెల్లించినట్లు సంతోష్ రెడ్డి తెలిపారు.

# ములుగు వార్త

## ములుగు జిల్లా కమీటి రద్దు

**ఏఎస్‌పి అద్యక్షుడు ఉయిక శంకర్**



**వెంకటాపురం(నూగూరు), జనవరి09,ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని స్దానిక ఆదివాసీ సంక్షేమ పరిషత (ఏఎస్‌పి) కార్యలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహిం చారు ఈకార్యక్ర మానికి ముఖ్యఅతిధిగా రాష్ట్ర అద్యక్షుడు ఉయిక శంకర్ హాజరైయ్యారు ఈసందర్భంగా అయన మాట్లాడుతూ ములుగు జిల్లాలో ఉన్న పాత జిల్లా కమీటిని రద్దు చేశాము అని నూతన కమీటిని త్వరలో ఏన్నుకుంటాం అని అలాగే రాష్ట్రవ్యాప్తంగా డివిజన్,మండల కమీటీలు కూడా ఎన్నుకోనున్నట్లు తెలిపారు నూతన కమీటిలు ఎన్నుకున్న తర్వాత కార్యచరణ మొదలు పెడతాము అని నూతన కమీటిలు ద్వారా ఏజేన్సీ లో చట్టాలు అమలు,అటవిహక్కుల కోసం పోరాటానికి సిద్దంగా ఉండాలని పిలుపునిచ్చారు ఈకార్యక్రమంలో తాటి నాగరాజు,బోగ్గుల సమ్మయ్య, ఇర్పరాజు, కోరం ప్రసాద్,ఉయిక గోపి,శ్యామల వంశీ,వెంకటేశ్వర్లు,ఉయిక జగన్,పోడెం రాజేష్,సురేష్ తదితరులు పాల్గోన్నారు.

## శబరిమలైకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు



**ఏటూర్‌నాగారం, జనవరి 09, ప్రభాతవార్త:**
మండల కేంద్రంలో అయ్యప్ప మాలాధారణ స్వాములు మండల కాల దీక్ష పూర్తి చేసుకొని ఇరుముళ్ళతో అయ్యప్ప స్వామి దివ్య జ్యోతి దర్శనా నికై శబరిమలైకు మంగళవారం బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా స్థానిక అయ్యప్ప స్వామివారి ఆలయ ప్రాంగణంలో పండగ వాతావరణం నెలకొంది. మంగళవారం ఉదయం నుండి స్వాములందరికీ పర్వతాల లాలయ్య గురు స్వామి అయ్యప్ప నామ స్మరణలు .... శరణ ఘోష నడుమ ఇరుముళ్లు కట్టుగా భక్తుల కోలా హలం నడుమ స్వాములు శబరిమలైకు బయలుదేరి వెళ్లారు. నలబదిఒక్క దినములు కఠోర దీక్ష చేబూని నియమ నిష్టలతో స్వామిని కొలుస్తూ కోరిన కోర్కెలు నెరవేరాలని ప్రార్థిస్తూ శబరి మలై దర్శనానికి తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో బోడ సత్యం గురు స్వామి, బొల్సాని గౌరి శంకర్ గురుస్వామి, మైనర్ స్వామి, ఎస్టీవో రాజు స్వామి, బోడ శంకర్ గురుస్వామి, సతీషగురు స్వామి, కార్తీక్ స్వామి, కన్నెస్వాములు, గురు స్వాములు, పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నను విమర్శిస్తే సహించం

**రాష్ట్ర కమిటీ సభ్యులు అచ్చునూరి కిషన్**



**ములుగు, జనవరి 9, ప్రభాతవార్త :**
తీన్మార్ మల్లన్నపై అక్కసుతో మాట్లాడే పల్లా రాజేశ్వర్ రెడ్డి నోరు అదుపులో ఉంచుకోవాలని తీన్మార్ మల్లన్న టీం రాష్ట్ర కమిటీ సభ్యుడు, ములుగు జిల్లా ఇంచార్జ్ అచ్చునూరి కిషన్ అన్నారు. బిఆంఎస్ పాలనలో ఎలక్ట్రిసిటి బోర్డులో అక్రమంగా 27 మంది ఉద్యోగాలు పొంది ప్రజలు కట్టె పన్నులతో జీతాలు తీసుకుంటూ విలాసవంతమైన జీవితాన్ని గడిపారని, గత పాలకుల అరాచకాలను తప్పిదాలను మార్నింగ్ న్యూస్‌లో ప్రతి రోజు ప్రజలకు తెలియజేస్తున్నారని, దీనిని జీర్ణించుకోని జనగాం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మీడియా సమావేశంలో డిఫర్మేషన్ కేసు పెడతానని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గతంలో తీన్మార్ మల్లన్నపై అనేక రకాలైన కేసులు, దాడులు, 103 రోజులు జైల్లో నిర్బంధించడం, టీమ్ సభ్యులను బెదిరంచడం, దాడులు చేయడం జరిగిందని తెలిపారు.

# మట్టి.. కొల్లగొట్టి.. ఇటుకబట్టీ

-అక్రమంగా ఇటుక బట్టీల నిర్వహణ

-శిఖం భూముల్లో మట్టి తవ్వకాలు

-ఉచిత విద్యుత్ వినియోగం

-పట్టించుకొని అధికారులు

**పరకాల-ప్రభాతవార్త:**

వాల్టా చట్టానికి విరుద్ధంగా అక్రమ ఇటుక బట్టీల వ్యాపారం పరకాల డివిజన్‌లో యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. దీనిపై సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి.

**20 వరకు బట్టీలు..**

డివిజన్ పరిధిలో 20 వరకు అక్రమ ఇటుక బట్టీలు ఏర్పాటు చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా బట్టీల నిర్వహణ చేపడుతున్నారు. రెవెన్యూ, ఇరిగేషన్, విద్యుత్, పోలీస్, మైనింగ్ శాఖల సిబ్బంది పట్టించుకోవడం లేదు.

**శిఖం భూముల నుంచి మట్టి తరలింపు...**

ఇటుక బట్టీలు నిర్వహిస్తున్న ప్రాంతాల దగ్గరలో ఉన్న శిఖం భూముల్లో నుంచి నల్ల మట్టి తరలింపు యథేచ్ఛగా జరుగుతోంది. రాత్రివేళల్లో జేసీబీలతో తవ్వకాలు జరుపుతూ టిప్పర్లు, ట్రాక్టర్ల ద్వారా మట్టిని బట్టీల వద్దకు తరలించి నిల్వ చేసుకుంటున్నారు. పట్టా భూముల్లో నుంచి సైతం మట్టి తరలింపు నిత్యం జరుగుతోంది. ఇటుకలను కాల్చేందుకు అవసరమైన బొగ్గు, కలపను ఇష్టారీతిని వివిధ ప్రాంతాల నుంచి తీసుకవచ్చి నిల్వ చేశారు.

**ఉచిత విద్యుత్ దుర్వినియోగం..**

ప్రభుత్వం రైతుల కోసం సరఫరా చేస్తున్న ఉచిత విద్యుత్ కొందరు వ్యాపారులకు వరంగా మారింది. ఉచిత విద్యుత్‌ను యథేచ్ఛగా వినియోగిస్తూ అక్రమార్కులు ఇటుక బట్టీలు నిర్వహిస్తున్నారు. ఇటుకల తయారీ కోసం అవసరమయ్యే నీటి కోసం విద్యుత్ అక్రమంగా వినియోగిస్తున్నారు. అక్రమ విద్యుత్ కనెక్షన్‌లను అరికడితే విద్యుత్ సరఫరా మరింత మెరుగు పడుతుందని పలువులు రైతులు వాపోతున్నారు. ఇంత జరుగుతున్నా ట్రాన్స్ కో అధికారులు చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఈ విషయం ఉన్నతాధికారులకు తెలిసినా నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై పలు అనుమానాలకు తావిస్తోంది. ఇటుకలకు విపరీతమైన డిమాండ్ ఉండడంతో పుట్టగొడుగుల్లా ఇటుక బట్టీల నిర్వహణ చేపడుతున్నారు.



**బాల కార్మికులతోనూ పనులు...**

ఇటుక బట్టీల వ్యాపారులు ఎక్కువగా ఛత్తీస్‌గడ్, ఒడిశానుంచి కార్మికులను తీసకువస్తుంటారు. ఇందులో బాల కార్మికులే ఎక్కువగా ఉండడం గమనార్హం. ప్రతి ఇటుక బట్టీ వ్యాపారి వద్ద సుమారు నలుగురు నుంచి ఐదుగురు వరకు బాల కార్మికులు పని చేస్తుంటారు. అధికారులు స్పందించి నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న ఇటుక బట్టీలపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# మృతుల కుటుంబాలకు పరామర్శ



**పరకాల, జనవరి 9, ప్రభాతవార్త**

మృతుల కుటుంబాలకు ఎల్లప్పుడు అండగా ఉంటామని మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ భరోసాను ఇచ్చారు. సోమవారం పట్టణంలోని 12వ వార్డులో కోడెల రామ్మూర్తి-లింగమూర్తి తల్లి కోడెల బుచ్చమ్మ, ఎల్ఐసి ఏజెంట్ ఆకుల కృష్ణ తండ్రి ఆకుల రామయ్య ఇటీవల మృతిచెందారు. విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ వేరు వేరుగా మృతుల కుటుంబాలను పరామర్శించారు. చిత్రపటాలకు వేరువేరుగా పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. వీరి మృతి వారి కుటుంబాలకు తీరని లోటని వారి కుటుంబానికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బండి రాణి సదానందంగౌడ్, మడికొండ సంపత్‌కుమార్, నల్లెల జ్యోతి, అనిల్‌కుమార్, పసుల లావణ్య రమేష్, శనిగరపు రజిని నవీన్, మార్క ఉమా రఘుపతిగౌడ్, బిఆర్ఎస్ నాయకులు, బొచ్చు జితేందర్ పాల్గొన్నారు.

## ఎస్సై శ్రీకాంత్ రెడ్డిని సన్మానించిన జ్వాల యూత్ బృందం



**తాడ్వాయి ప్రభాతవార్త:**

తాడ్వాయి మండలానికి నూతనంగా విచ్చేసి సబ్ ఇన్‌స్పెక్టర్(ఎస్ఐ)గా బాధ్యతలు స్వీకరించిన జ్వాలా యూత్ అండ్ ట్రస్ట్ గౌరవసలహాదారులు ననిగంటి శ్రీకాంత్ రెడ్డిని మార్యదపూర్వకంగా జ్వాలా యూత్ అండ్ ట్రస్ట్ బృందం కలిసింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో మంగపేట, ఏటూరునాగారం మండలాల్లో ఎస్ఐగా విధులు నిర్వహించిన శ్రీకాంత్ రెడ్డి మళ్ళీ బదిలీపై ఈ ప్రాంతానికి రావడం చాలా సంతోషకరం అన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జ్వాలా యూత్ అధ్యక్షులు కోడెల నరేష్, ప్రధాన కార్యదర్శి మునిగల రాకేష్, ఉపాధ్యాక్షులు పుల్లంశెట్టి అజయ్, కస్పా ముకుందం, కార్యదర్శి బండపల్లి రవిగౌడ్, ఆత్మకూరి సతీష్, ప్రచారకార్యదర్శి ముప్పారపు రాజు, కోశాధికారి గగ్గురి మహేష్, గౌరవసలహదారులు సయ్యద్ బాబా, చాదా మల్లయ్య, మర్రి చంద్రయ్య, సభ్యులు ఇంత్యాజ్, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## టిపిసిసి సోషల్ మీడియా ఎగ్జిక్యూటివ్ సమావేశంలో నీలకంఠం రాజు

**చిట్యాల రూరల్, జనవరి 09, ప్రభాతవార్త:**

చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా నకిరేకల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ నీలకంఠం రాజు మంగళవారం హైద్రాబాద్‌లోని గాంధీభవన్‌లో జరిగిన టిపిసిసి సోషల్ మీడియా ఎగ్జిక్యూటివ్ సమావేశంలో పార్టీ వ్యవహారాల నూతన ఇంచార్జి దీపాదాస్ మున్షి, పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు మహేష్‌కుమార్‌తో కలిసి పాల్గొన్నారు. ఇటీవల జరిగిన తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ప్రజల్లోకి సోషల్ మీడియా విస్తృతంగా ప్రచారం చేయడం ద్వారా క్షేత్రస్థాయిలో తీసుకెళ్ళి పార్టీ విజయానికి చేసినందుకు దీపాదాస్ మున్షి సోషల్ మీడియా కోఆర్డినేటర్లను ఆమె అభినందించారు. ఈ సమావేశంలో పాల్గొన్న నీలకంఠం రాజును కూడా అభినందించారు. త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో కూడా అత్యధిక ఎంపి స్థానాలకు కైవసం చేసుకునేలా సోషల్ మీడియా కృషి చేయాలని ఆమె సూచించినట్లు ఆయన పేర్కొన్నారు.




## ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ



**కరీంబాద్, జనవరి 9, ప్రభాతవార్త**

శివనగర్ 34 డివిజన్‌లో రెడ్డి కృష్ణ స్వామి గృహములో ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి పడిపూజ ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన 34వ డివిజన్ కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి రెడ్డి నాగరాజు, కాళీ రాజు గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేశారు.

## హైదరాబాద్‌కు తరలి వెళ్లిన సాక్షర భారత్ కోఆర్డినేటర్స్

**ప్రభాతవార్త ఎల్కతుర్తి:**

మండల కేంద్రం నుండి సాక్షర భారత్ కో ఆర్డినేటర్లు మంగళవారం ఉదయం హైదరాబాద్‌కు తరలి వెళ్లినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా కోఆర్డినేటర్లు మమత సుజాత, అరుణ, కుమారి, స్వామి మాట్లాడుతూ.. సాక్షరభారత్‌లో గత 20 సంవత్సరాల నుండి విధులను నిర్వహిస్తున్న క్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడగానే మమ్ములను తీసివేయడం జరిగిందని, తెలంగాణ రాకముందు వచ్చాక గ్రామాలలో ప్రజల కోసం సేవ చేశామని నీటి, ఇంటి పన్నులు, నల్లపన్నులు ముందుండి వసూలు చేసి ప్రభుత్వానికి ఆదాయన్ని తీసుకువచ్చామని అన్నారు. నిరక్షరాశులను అక్షరాశులుగా చేసిన చరిత్ర మాధవి తెలంగాణ రాష్ట్రంలో 18,000 మంది పోరిటల్ ఉన్నప్పటికీ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ గ్రామాల్లో ఉన్న నల్ల కోసం వినియోగించుకోవాలని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, డీపూట్యీ సీఎం, ఇతర మంత్రులను కలిసి వినతిపత్రం అందించినట్లు వారు తెలిపారు.

## రిటైర్డ్ ఎక్సైజ్ సీఐపై కేసు నమోదు

**కరీంబాద్, జనవరి 9, ప్రభాతవార్త**

వరంగల్ పెరుకవాడకు చెందిన రిటైర్డ్ ఎక్సైజ్ సీఐ దిడ్డి నరేందర్ పైన ఎస్సీ,ఎస్టీ కేసు నమోదు చేసినట్లు మిల్స్ కాలనీ సీఐ సురేష్ తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం సాకరాసికుంటకు చెందిన సమ్మయ్యకు 2012లో దిడ్డి నరేందర్ 10 లక్షల రూపాయలు తీసుకొని భూమి అమ్మాడు. ఆ తర్వాత భూమి ఎక్కడుందో చూపకుండా జాప్యం చేస్తూ వచ్చాడు. స్థలం చూపాలని నిలదీయడంతో తనని కులం పేరుతో దుర్భాషలాడాడని సమ్మయ్య ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

**ములుగు, జనవరి 9, ప్రభాతవార్త :**



జాతీయ రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీ కొని ఒకరు మృతి చెందిన సంఘటన ములుగు మండలంలోని మల్లంపల్లి శివారులో మంగళవారం రాత్రి జరిగింది. స్థానికుల కథనం ప్రకారం వరంగల్ జిల్లా బోల్లోనిపల్లె గ్రామానికి చెందిన బోళ్ల సారంగపాణి (65) తన వ్యక్తిగత పనుల మీద మల్లంపల్లి గ్రామానికి వెళ్లి తిరిగి తన గ్రామానికి మూడు చక్రాల ఎక్సెల్ వాహనంపై వస్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య ఉమాదేవి, కూతురు ఉన్నారు. విషయం తెలుసుకున్న ములుగు ఎస్సై సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన స్థానికుల ద్వారా తెలుసుకొని, మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# పెండింగ్ వేతనాల చెల్లింపులో చొరవ చూపిన మంత్రి సీతక్క

## సీతక్కకు కృతజ్ఞతలు తెలిపిన ఈజీఎస్ ఉద్యోగులు

### ఈజీఎస్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

### సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు మాలోతు రాజు



ములుగు, జనవరి 9, ప్రభాతవార్త : ములుగు జిల్లా ఉపాధి హామీ ఉద్యోగులైన ఏపీఓ, ఈసిఎస్‌టిఏఎస్, సిఓఎస్ లు ఐక్య కార్యచరణ కమిటీగా సమావేశమై గత రెండు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను ఇప్పించినందుకు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డా. దనసరి సీతక్క కు 12,841 మంది ఉద్యోగుల తరపున ములుగు జిల్లా గౌరవ అధ్యక్షులు మాలోతు రాజు ఆధ్వర్యంలో మంగళవారం సమావేశమై కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న 12,841 మందిని రెగ్యులరైజ్ చేస్తామని మేనిఫెస్టోలో పెట్టిన విధంగా రెగ్యులర్ చేయడానికి శీతకాల సమావేశం అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఉపాధి హామీలో గత 18 సంవత్సరాలుగా పని చేస్తున్న ఉద్యోగుల కుటుంబాలలో వెలుగులు నింపుతారని ఆశతో ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జేపిసి చైర్మన్ ఎన్. సునీత, వైస్ చైర్మన్ కిశోర్, ప్రసూన, అంకూస్, చరణ్, ప్రధాన కార్యదర్శి రామయ్య, అనిల్, సురేష్ కోశాధికారి సదయ్య, గణేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను కాపాడండి

### -ప్రజావాణిలో విన్నవించుకున్న ఎల్లాపూర్ జేఏసీ

హసన్ పర్తి, ప్రభాతవార్త: గ్రేటర్ వరంగల్ పరిధిలోని 56వ డివిజన్ ఎల్లాపూర్ గ్రామ శివారులో ఉన్న ప్రభుత్వ భూములు ఏదేచ్ఛగా కబ్జాకు గురికాబడుతున్నాయని గ్రామ జేఏసీ నాయకులు అనేక సందర్భాల్లో సంబంధిత అధికారులకు విన్నవించుకున్న ప్పటికీ ఫలితం లేకుండా పోయింది. గ్రామంలో పూర్వకాలంలో దానం చేసిన భూమిని సైతం కొంతమంది గ్రామ అవసరాలకు లేకుండా మింగేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎలాగైనా ప్రజా అవసరాలకు ఉపయోగపడే నిర్మాణాలను చేపట్టి ప్రభుత్వ భూములను రక్షించుకోవాలని దృఢ సంకల్పంతో జేఏసీ నాయకులు మంగళవారం హైదరాబాద్‌లో నిర్వహించబడుతున్న ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని సీఎం రేవంత్ రెడ్డికి వినతిపత్రాలను సమర్పించారు. వీరు సమర్పించిన వినతిపత్రంలో గ్రామంలో నిర్మించబడుతున్న నూతన ప్రాథమిక హెల్ప్ సెంటర్ నాణ్యత లోపాలను ఎత్తి చూపుతో సదరు సదరు కాంట్రాక్టర్‌ను మందలించి నాణ్యతతో కూడిన నిర్వాణం చేపట్టాలని సూచించారు. అదేవిధంగా అంబేద్కర్ భవన నిర్మాణానికి కేటాయించిన భూమిని గ్రామానికి అప్పగించాలని సూచించారు. గ్రామానికి చెందిన ఓ దయామయుడు దానం చేసిన భూమిని గత ప్రభుత్వం లోని కొంతమంది ప్రజాప్రతినిధులు కబ్జా చేయుటకు ప్రయత్నించి, ఆ ప్రయత్నాన్ని ఇప్పటికే కొనసాగిస్తున్నారని, వాటికి అడ్డుకట్టలు వేసి ఆ భూమిని గ్రామస్తులకు అప్పగించాలని విన్నవించుకున్నారు. గ్రామంలో ముదిరాజులు లేనప్పటికీ రెండు చెరువులు ఇతర గ్రామాల్లోని ముదిరాజుల ఆధీనంలో ఉన్నాయి. వాటిని ఎల్లాపూర్ గ్రామంలోని నిరుద్యోగ యువకులకు



కేటాయించి చేపల పెంపకమును నిర్వహించుకోనుటకు సహకరించాలని కోరారు. హైదరాబాద్ ప్రజా వాణిలో వినతిపత్రం ఇచ్చిన వారిలో జేఏసీ కన్వీనర్ దుర్గాప్రసాద్, ప్రధాన కార్యదర్శి వెలిసోజు బుచ్చి రాములు, ఉపాధ్యక్షుడు రాజమౌళి, సహాయ కార్యదర్శి షేక్ బాబు, కోశాధికారి మధుసూదన్ రెడ్డి, నాగరాజు, ఇతర సభ్యులు ఉన్నారు.

# మేడారం సమ్మక్క సారక్క జాతరపై మంత్రుల సమీక్షా సమావేశం

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ: మేడారం సమ్మక్క సారక్క జాతరపై హైదరాబాద్‌లో గల ఎంసిఆర్‌హెచ్ఆర్‌డిలో మంత్రుల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో పాల్గొన్న మంత్రులు, రెవెన్యూ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, దేవాలయ శాఖ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయతీ రాజ్ మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, సీఎస్ శాంతి కుమారి, డిజిపి రవి గుప్తా, పోలీస్ రెవిన్యూ అటవీ గిరిజన శాఖ ఉన్నత అధికారులు హనుమకొండ, వరంగల్, ములుగు, జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్లు, పోలీస్, అటవీ, రోడ్లు భవనాలు, రవాణా, సమాచార శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో ఎంతో ప్రతిష్టాత్మకంగా సమ్మక్క సారాలమ్మ జాతర నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.75 కోట్లను విడుదల చేసిందని అన్నారు. దేశంలో అత్యధిక భక్తులు సందర్శించే ఈ జాతర గిరిజన, ఆదివాసి సంప్రదాయ నృత్యాలతో పాటు ఇతర రాష్ట్రాల కళాకారుల బృందాలతో ప్రత్యేకమైన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. జాతరలో మీడియా సెంటర్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ దఫా జాతర ప్రాంతాన్ని 10 జోన్లుగా వర్గీకరించాలన్నారు. భక్తులు..వన దేవతలను ప్రశాంతంగా దర్శించుకుని



తిరిగి అంతే ప్రశాంతంగా వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. భక్తులకు స్నానాల ఘట్టల వద్ద ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని, జంపన్న వాగులో నీరు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకునేందుకు ఎప్పటికప్పుడు వ్యర్థాలను తొలగించాలని అధికారులను ఆదేశించారు. శానిటేషన్ పనులను కూడా అధికారులు సమర్థవంతంగా చేపట్టాలన్నారు. పెండింగ్ పనులపై దృష్టి సారించాలన్నారు. గతంలో కంటే మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. తాగునీరు ఇతర వసతుల కల్పనపై దృష్టి సారించాలన్నారు. సామాన్య భక్తుల క్యూలైన్లు, భారీకేడ్లు ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.

# రక్తదానం మహాదానం

### : ప్రిన్సిపాల్ ఎస్ ధర్మేంద్ర

ప్రభాతవార్త-సుబేదారి: జీవితాలను రక్షించడంలో, ఆరోగ్య సంరక్షణలో రక్తదానం మహా యోగ్యమని హన్మకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ ధరేంద్ర అన్నారు. జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటీ వారు కళాశాల విద్యార్థుల నుండి రక్తదానం స్వీకరించారు. అనంతరం ప్రిన్సిపాల్ విద్యార్థులను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ వైద్యపరమైన అత్యవసర పరిస్థితులు, ప్రమాదాలు, శస్త్ర చికిత్సలలో రక్తాన్ని సకాలంలో పొందడం వల్ల రోగిని కాపడవచ్చని, క్యాన్సర్, రక్తహీనత, రక్త రుగ్మతలు వంటి అనారోగ్యలతో బాధపడుతున్న వ్యక్తులకు, వారి జీవన నాణ్యతను మెరుగుపరచడానికి క్రమం తప్పకుండా రక్త మార్పిడులు అవసరమని అన్నారు. రక్తం కృత్రిమంగా తయారు చేయలేని విలువైన వనరని, ఇతరులకు సహాయం చేయడానికి నిస్వార్థంగా తమ విద్యార్థులు 27 యూనిట్ల రక్తాన్ని దానం చేయడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ రక్తదాన శిబిర కార్యనిర్వాహకులు డాక్టర్ కిషన్ రావు, డాక్టర్ మసూద్, రక్తదాన ప్రేరకుడు జి శ్రీనివాస్, ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ సంఘం రాష్ట్ర అసోసియేషన్ ప్రెసిడెంట్ ఈ శ్రీనివాస్ రెడ్డి, ఆర్ మాధవి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అరుణ్ ప్రభాత్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# అభయాంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి భూమిపూజ

మహబూబాబాద్, జనవరి9, ప్రభాతవార్త



మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని గాయత్రిగుట్ట ఎదురుగా నూతనంగా నిర్మిస్తున్న అభయాంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి మంగళవారం ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయ నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. అందరు కలసికట్టుగా కృషిచేస్తేనే ఎటువంటి ఆటంకాలు లేకుండా ఆలయ నిర్మాణం త్వరితగతిన పూర్తి అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, డిఎస్పి సత్యనారాయణ, 13వ వార్డు కౌన్సిలర్ దండెబోయిన వెంకన్న, కోఆప్షన్ సభ్యులు నిమ్మల శ్రీనివాస్, లక్ష్మినారాయణ, అనుమాల వెంకటేశ్వర్లు, చిదిరాల శరత్, వెంకట్రాం తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా జడ్జిని కలసిన కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

మహబూబాబాద్, జనవరి9, ప్రభాతవార్త



ఇటీవల మహబూబాబాద్ జిల్లా కలెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మంగళవారం జిల్లా ప్రిన్సిపల్ జడ్జి చంద్ర శేఖర ప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలసి పూలమొక్కను అందజేశారు.

# మంత్రి కొండ సురేఖను కలసిన బలరాంనాయక్

మహబూబాబాద్, జనవరి9, ప్రభాతవార్త



రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన మంత్రి కొండ సురేఖను మంగళవారం హైద్రాబాద్‌లోని సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లాలో గిరిజనులు ఎక్కువగా ఉన్నందున వారి హక్కులను కాపాడాలన్నారు. వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. మహబూబాబాద్ నియోజకవర్గంలో పలు సమస్యలపై మంత్రితో చర్చించి మహబూబాబాద్‌ను అభివృద్ధిపథంలో నడిపించాలని కోరారు.

# పాఠకుల హృదయాలలో నిలిచిన పత్రిక 'వార్త'

### -చిట్యాల తహశీల్దార్ సుమన్

చిట్యాల, జనవరి 9, ప్రభాతవార్త



నిజాలను నిర్భయంగా ప్రచురిస్తూ, పాఠకుల హృదయాలలో నిలిచిన జాతీయ పత్రిక 'వార్త' అని తహశీల్దార్ సుమన్ అన్నారు. 'వార్త' జాతీయ పత్రిక రూపొందించిన 2024ఏడాది క్యాలెండర్‌ను ఆయన మంగళ వారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా తాసీల్దార్ మాట్లాడుతూ..తెలుగు జాతీయ దినపత్రిక వార్త నిజాలను నిర్భయంగా రాస్తూ గత 25ఏండ్లుగా ప్రజలు, పాఠకుల హృదయాలలో సుస్థిర స్థానాన్ని దక్కించుకుందనీ పేర్కొన్నారు. ప్రజా సమస్యల పట్ల అనునిత్యం అండగా ఉంటూ అనేక పరిష్కార మార్గాలు చూపిందని కొనియాడారు. తాసీల్దార్ వెంట నాయబ్ తాసీల్దార్ శివతేజ, కంప్యూటర్ ఆపరేటర్ శశి, తదితరులు ఉన్నారు.

# బ్యాడ్మింటన్లో రాణిస్తున్న పోలీస్ అధికారులు

<u>ప్రభాతవార్త-బాలసముద్రం:</u>

రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ క్రీడా పోటీల్లో రాణిస్తున్న వరంగల్ పోలీస్ కమీషనరేట్‌కు చెందిన అదనపు డిసిపి పి.సంజీవ్, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి యం.జితేందర్ రెడ్డిలను వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ అభినందనలు తెలియజేశారు. ఈ నెల 5 నుండి 7వ తేదీ వరకు హైదరాబాద్‌లో నిర్వహించిన 9వ రాష్ట్రస్థాయి మాస్టర్స్ బ్యాడ్మింటన్ క్రీడా పోటీల్లో వరంగల్ కమీషనరేట్ పోలీస్ అధికారులు సత్తాచాటారు. ఈ పోటీల్లో 55 సంవత్సరాల వయస్సు విభాగంలో స్పెషల్ బ్రాంచ్ ఏసిపి



జితేందర్ రెడ్డి మిక్సిండ్ డబుల్స్‌లో గోల్డ్ మెడల్ సాధించగా, సింగల్స్ విభాగంలో రన్నరప్ నిలవడంతో పాటు డబుల్స్ విభాగంలో అదనపు డిసిపి సంజీవ్‌తో కల్సి ఆడిన డబుల్స్ విభాగంలో జరిగిన ఫైనాల్స్‌లో రన్నరప్ నిలిచారు. ఈ పోటీల్లో ఒక గోల్డ్‌తో పాటు రెండు సిల్వర్ పతకాలను సాధించినందుకుగాను ఈ సంవ త్సరం మార్చ్‌లో హరియాణాలోని పంచా కుల జిల్లాలో జరగబోయే జాతీయ స్థాయి మాస్టర్స్ బ్యాడ్మింటన్ పోటీలకు ఏసిపి జితేందర్ రెడ్డి ఎంపికైనాడు. ఈ సందర్భంగా బ్యాడ్మింటన్ పోటీల్లో రాణించిన పోలీస్ అధికారులను పోలీస్ కమీషనర్ అభినందించడంతో పాటు రాబోయే రోజుల్లో మరిన్ని పతాకాలను సాధించడంతో పాటు నేటి తరం క్రీడాకారులకు ఆదర్శంగా నిలవాలని సూచించారు.

# మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహద పడతాయి

**కాంగ్రెస్ జిల్లా నాయకులు కోడం శివకృష్ణ**

<u>ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్</u>

వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని యువత క్రీడల్లో రాణించి నపుడే రాష్ట్రానికి ఎంతో గొప్పపేరు వస్తుందని, అలాగే మానసిక ఉల్లా సంతో చదువులో రాణిస్తారని వన్‌గ్రామ్ గోల్డ్ అధినేత, వరంగల్ 33వ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ నాయకులు కోడెం శివకృష్ణ అన్నారు. రామ స్వామి ఆలయ ప్రాంగణంలో ఎండి.అక్తర్ ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న కెపిఎల్ 14 స్టేట్ లెవల్ క్రికెట్ పోటీల ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. పరకాల వర్సెస్ దేవన్నపేట మ్యాచ్‌ని టాస్‌వేసి ప్రారం భించారు. ఈ సంద ర్భంగా కోడెం శివకృష్ణ మాట్లాడుతూ యువత క్రీడల్లో పాల్గొనడం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం పెంపొందు తుంద న్నారు. యువత అదేపనిగా స్మార్ట్‌ఫోను మాయా జాలంలో పడకుండా



ఉదయం, సాయంత్రం క్రీడల్లో పాల్గొని తగిన నైపుణ్యం సాధించాలన్నారు. ముఖ్యంగా యువతీ, యువ కులు చెడు మార్గంలో వెళ్లకుండా ఏదైనా క్రీడల్లో రాణిస్తే గుర్తింపుతో పాటు ప్రభుత్వ ఉద్యోగ అవకాశాల్లో కూడా ప్రత్యేక గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కత్తెరశాల శ్రీధర్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## సదానందం కుటుంబానికి ఆత్మీయ పరామర్శ

**ఆర్థిక సాయం అందించిన సిబ్బంది**

<u>ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్</u>




వరంగల్ తహసీల్దార్ కార్యాలయంలో గత ఐదు సంవత్సరాల నుంచి గ్రామ రెవెన్యూ అధికారిగా పని చేస్తూ (ప్రస్తుతం ఎంజిఎంలో జూనియర్ అసిస్టెంట్)గా పని చేస్తున్న సదానందం హార్టు ఎటాక్‌తో ఇటీవల మర ణించారు. మంళవారం సదానందం ఇంటికి తహసీల్దార్ ఎండి.ఇక్బాల్‌తో కలిసి వరంగల్ కార్యాలయ సిబ్బంది వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందించారు. అదేవిధంగా ఆ కుటుంబ సభ్యులకు ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్, నో ఎర్నింగ్ సర్టిఫికెట్, డెత్ సర్టిఫికెట్ ఇంటికి వెళ్లి ఇచ్చి త్వరితగతిన జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి కారుణ్య నియామకం చేపట్టుటకు హామీ ఇచ్చారు.

## గ్రాడ్యుయేట్స్ ఓటు నమోదు చేసుకోవాలి

<u>ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 9 ప్రభాతవార్త :</u>

తెలంగాణ గ్రాడ్యుయేట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ట్స్ కాలేజ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ చిర్ర రాజు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబం ధించి 2020, నంబరు 1లోపు డిగ్రీ పూర్తి చేసిన వారు




ఆన్‌లైన్‌లో గానీ ఆఫ్‌లైన్‌లో గానీ తమ ఓటు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కాలేజీ అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ తిరునహరి శేషు, డాక్టర్ చింతం ప్రవీణ్‌కుమార్, డాక్టర్ సత్యాగ్రహి తదితరులు పాల్గొన్నారు. ఆర్ట్స్ కాలేజీలో జరిగిన గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు అవగాహన కార్యక్రమంలో వారు పాల్గొని పై తేదీలోపు ఏవిధమైన డిగ్రీ కలిగి ఉన్నవారైనా ఓటు నమోదు చేసుకోవలని వారు సూచించారు.

## మహిళలు జీవనోపాదులను పెంపొందించాలి

**డిఆర్డిఏ-సెర్ప్ ఏపీడీ గొట్టె శ్రీనివాస్**

<u>ఐనవోలు,(వర్ధన్న పేట)ప్రభాతవార్త</u>

మహిళలు ఆదాయ అభివృద్ధి కార్య క్ర మాలపై ప్రత్యేక దృష్టి సారించి జీవనోపాదులు పెంపొం దించుటకు కృషి చేయా లని డిఆర్డిఏ-సెర్ప్ ఏపీడీ గొట్టె శ్రీనివాస్ సూచించారు. మంగళవారం మండల కేం ద్రంలో గల పేదరిక నిరూ ్మలన సంస్థ మండల కార్యాల యంలో వివిధ



గ్రామాల గ్రామైక్య సంఘాల ప్రతి నిధులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి, గ్రామ ఐక్య సంఘాల ద్వారా అందించే సామాజిక పెట్టుబడి నిధులతో మహిళలు ఎస్విఈపి, ఫామ్, నాన్ ఫామ్, విభాగాల కింద ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలను నెలకొల్పి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు. గ్రామ ఐక్య సంఘాల ప్రతి నిధులు బాధ్యతగా విధులను నిర్వర్తిస్తూ సిబ్బంది సలహాలు సూచనల మేరకు వివోఏల సమన్వయ సహకారంతో సంస్థలను బలోపేతం చేయుటకు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో వర్ధన్నపేట ఏబీఎన్ వీర్ల వేణు, సీసీలు గోలి కొమురయ్య, రమేష్, పెండ్లి సంపత్, నునావత్ స్వామి, సునీల్, ఎమ్మెస్ ప్రతినిధులు సమావేశ అధ్యక్షురాలు రజిత, శ్రావణి, పల్లవి, సునీత, ఎమ్మెస్ అసిస్టెంట్ రేవతి, వివిధ గ్రామాల అధ్యక్ష కార్యదర్శిలు ఎండి భాను, బొంతల మౌనిక, లక్ష్మీ, అనిత, ముత్యం జ్యోతి, బొమ్మెర పూషమ్మ, సంధి పద్మ పాల్గొన్నారు.

## సీఎం రేవంత్‌కు ఐనవోలు జాతర ఆహ్వానం

<u>ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:</u>

సీఎం రేవంత్‌రెడ్డిని ఐనవోలు జాతరకు మంత్రి కొండ సురేఖతో కలిసి ఆహ్వాన పత్రికను వర్ధన్నపేట శాసన సభ్యులు కేఆర్ నాగరాజు అంద జేశారు. ఆయనతో పాటు ఆలయ ఈవో నాగేశ్వరరావు, ప్రధాన అర్చకులు, హనుమ



కొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్‌రెడ్డి, సీనియర్ న్యాయవాది నిమ్మని శేఖర్‌రావు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# వరంగల్ వార్త

## ప్రజాపాలన దరఖాస్తుల డాటా ఎంట్రీ వారంలోగా పూర్తి చేయాలి

**-జిల్లా అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా**

<u>పరకాల, జనవరి 9, ప్రభాతవార్త</u>



ప్రజాపాలన దరఖాస్తుల డేటా ఎంట్రీ వారంలోగా పూర్తి చేయాలని జిలాల్ల అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం పరకాల మున్సిపల్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన డేటా ఎంట్రీ పనితీరును అడిషనల్ కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా మాట్లాడుతూ ప్రతి దరఖాస్తు డేటా ఎంట్రీ సూక్ష్మంగా తప్పులు లేకుండా అప్‌లోడ్ చేయాలని అన్నారు, మున్సిపల్ 22 వార్డులలో మొత్తం 7వేలకు పైగా అభయహస్తం దరఖాస్తులు రావడం జరిగాయని, వాటన్నింటిని ప్రభుత్వ ఆదేశాల మేరకు డాట ఎంట్రి చేయాలని అన్నారు. డేటా ఎంట్రీ కోసం కంప్యూటర్‌లు, ల్యాప్‌టాప్‌లను సమ కూర్చినట్లు తెలిపారు. మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి ఇంది రమ్మ ఇండ్లు, చేయూత పథకాలు దరఖాస్తుల వివరాలను డాటా ఏంట్రీ ఆపరేటర్ల సమన్వయంతో ఆన్‌లైన్‌లో ఈ నెల 17వ తేదిలోగా నమోదు ప్రక్రియ పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ క్రమంలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అధికారుల పర్యవేక్షణలో వివరాలు నమోదు చేసే విధంగా చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఆన్‌లైన్‌లో నమోదు చేసే సమయంలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం వార్డుల వారిగా దరఖాస్తు సంఖ్య, కులం, పుట్టిన తేది, ఆధార్‌కార్డు, రేషన్ కార్డు, మొబైల్ నెంబర్, కుటుంబ సభ్యుల వివరాలు చిరునామా ఇతర వివరాలతో కూడిన ఆన్‌లైన్ ఫారంను ఎలాంటి తప్పులు లేకుండా దరఖాస్తు ఫారములో ఉన్న ప్రకారంగానే నమోదు చేసే విధంగా డాటా ఎంట్రీ ఆపరేటర్లకు అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శేషాంజన్ స్వామి, సానిటరీ ఇన్‌స్పెక్టర్ గంజి వెంకటరెడ్డి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## శరవేగంగా అభయ హస్తం దరఖాస్తుల ఎంట్రీ

**పర్యవేక్షిస్తున్న అడిషనల్ కమిషనర్, మోడల్ ఆఫీసర్**


**95 వేల దరఖాస్తుల కంప్యూటీకరణ**

<u>ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్</u>



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలనలో భాగంగా బల్దియా వ్యాప్తంగా అభయ హస్తం దరఖాస్తుల నమోదు ప్రక్రియ చురుకుగా కొనసాగుతుంది. 66 డివిజన్‌ల వ్యాప్తంగా 2,82,820 దరఖాస్తులు స్వీకరించిన క్రమంలో ఆ దరఖాస్తుల నమోదు ప్రక్రియను రెండు రోజులుగా నిరాటకంగా అడిషనల్ కమిషనర్ అనిసుర్ రషీద్, డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి పర్యవేక్షణలో కొనసాగుతుంది. మంగళవారం వరకు సుమారు 95వేల దరఖాస్తుల కంప్యూటీకరణ పూర్తి చేసినట్టు అధికారులు తెలిపారు. మంగళవారం ఒక్కరోజే రికార్డు స్థాయిలో సుమారు 50 వేల దరఖాస్తుల డేటా ఎంట్రీ పూర్తి అయినట్టు అధికారులు తెలిపారు.

జనగామ వార్త



# యువచైతన్య యూత్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి కబడ్డీ క్రీడోత్సవాలు

పాలకుర్తి, జనవరి 9 (ప్రభాతవార్త) :

పాలకుర్తి మండలకేంద్రానికి చెందిన యువ చైతన్య యూత్ క్లబ్ సభ్యులు ప్రతీ సంవత్సరం సంక్రాంతి పండుగ పర్వదినం సందర్భంగా అంగరంగ వైభవంగా దశాబ్ది కబడ్డీ క్రీడోత్స వాలకు క్రీడా ప్రాంగణాన్ని ముస్తాబు చేస్తున్న యువ చైతన్య యూత్ సభ్యులు మినీ ఇండోర్ స్టేడియంలా ప్రాంగణంలో అన్ని రకాల వసతులు ఏర్పాటు ఈనెల 12, 13, 14తేదీలలో జిల్లాస్థాయి దశాబ్ది కబడ్డీ క్రీడోత్స వాలు ప్రారంభం కానుండగా, ఈ కార్యక్రమానికి హాజరు కానున్న అతిరథ మహారథులు, ప్రముఖులు, జిల్లాస్థాయి క్రీడాకారులు, స్టేడియంను తలపించే విధంగా అన్నిరకాల హంగులతో సౌకర్యాలతో భారీ ఎత్తున డెకరేషన్ సెట్టింగులు ఏర్పాటు, మట్టిలోంచి మాణిక్యాలను వెలికి తీయాలన్న సదుద్దేశంతో గ్రామీణస్థాయి నుంచి జిల్లాస్థాయి క్రీడాకారులను ప్రోత్సహించాలని వారిని కూడా



వారి క్రీడా ప్రతిభను పలువురికి తెలిసేలా చేయాలని గత తొమ్మిదేళ్ల నుంచి అంగరంగ వైభవంగా అనుభవజ్ఞులైన వ్యాయామ ఉపాధ్యాయులచే సలహాలు, సూచనలు క్రీడాకారులకు అందిస్తూ అతిరథ మహారథులచే ముందుకు నడిపిస్తూ క్రీడాకారులకు అన్నిరకాల సౌకర్యాలతో భోజన వసతులు, క్రీడాకారులు విరామ సమయంలో గెస్టురూంలు, ఏర్పాటు చేస్తూ ఇటు క్రీడాకారుల మన్ననలు, అటు ప్రముఖుల మన్ననలు పొందుతు గెలిచిన క్రీడాకారులకు పెద్దఎత్తున పారితోషికం, బహుమతులు అందిస్తూ గెలుపు ఓటములు సహజమని, ఓటమి గెలుపుకు నాంది అని చాటిచెబుతు ఈసారి దశాబ్ది కబడ్డీ జిల్లాస్థాయి నిర్వహణలో ముందుకు సాగుతున్నారు.

## విజయవంతంగా జిల్లాస్థాయి ఉపన్యాస పోటీలు

జనగామ రూరల్, జనవరి 9 (ప్రభాతవార్త) :



మై భారత్ వికసిత్ భారత్ అనే అంశంపై నేహ్రూ యువకేంద్రం వరంగల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి క్రీస్తుజ్యోతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ యశ్వంతాపూర్ జనగామలో ఉపన్యాస పోటీలు విజయవంతమయ్యాయని జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్ తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథిగా ఫాదర్ విజయపాల్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ యువత అవకాశాలను వినియోగించుకుని ఎదగాలని అన్నారు. అందుకు నెహ్రూయువకేంద్రం మంచి వేదిక అని తెలిపారు. పై అంశంపై నిర్వహించిన పోటీలో గణయన నజ్ జిల్లాస్థాయి విజేతగా నిలిచింది. విజేతను రాష్ట్రస్థాయి పోటీలకు పంపించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జి.సుధాకర్, డాక్టర్ పి. యు అనిత, సయాబేగం విజేత నిర్ణేతలుగా వ్యవహరించారు. నాగరాజు ఎక్స్ ఎన్‌వై దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కొండా సురేఖను కలిసిన లక్ష్మీనారాయణనాయక్ దంపతులు

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



మంత్రి కొండా సురేఖను మర్యాదపూర్వకంగా కలిసినట్లు కాంగ్రెస్‌పార్టీ పీసీసీ సభ్యులు డాక్టర్ లకావత్ ధన్వంతి లక్ష్మీనారాయణ నాయక్ తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని జుబ్లీహిల్స్‌లో దేవాదాయ శాఖ, అటవీశాఖ మంత్రివర్యులు కొండా సురేఖను మర్యాదపూర్వకంగా కలిసి మహబూబాబాద్ ఎంపీ టికెట్‌ను ఆశిస్తున్నట్లు ఈసందర్భంగా మంత్రి కొండా సురేఖ సహకారం ఉండాలని కోరగా అందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి కొండా సురేఖ తన సహకారం ఉంటుందని, ఈవిషయమై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకవెళ్లతానని చెప్పినట్లు ధన్వంతి లక్ష్మీనారాయణ నాయక్ తెలిపారు.

## గంజాయి సరఫరాపై పోలీసుల ఆకస్మిక తనిఖీలు

జనగామ టౌన్, జనవరి 9 (ప్రభాతవార్త) :



జనగామ జిల్లాకేంద్రంలో గంజాయి సరఫరా గురించి జనగామ ఏసీపీ కొత్త దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం పోలీసులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా జనగామ జిల్లాకేంద్రంలో మంగళవారం సాయంత్రం 5.30గంటల నుంచి 7గంటల వరకు రైల్వేస్టేషన్‌లో ప్రయాణీకుల బ్యాగులను అదేవిధంగా రైల్వేస్టేషన్ ఏరియాలో ఉన్న పలుపాపులలో పోలీసులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో జనగామ ఎస్‌హెచ్ఓ ఎలబోయిన శ్రీనివాస్‌యాదవ్, జనగామ, బచ్చన్నపేట, నర్మెట, తరిగొప్పుల ఎస్ఐలు, పోలీసు సిబ్బంది మొత్తం 30మంది పాల్గొని తనిఖీలు నిర్వహించారు.

## కవి ఉపేందర్‌కు ఘనసన్మానం

పాలకుర్తి, జనవరి 9 (ప్రభాతవార్త) :



పాలకుర్తి మండలకేంద్రం బొమ్మెర గ్రామానికి చెందిన కవి దేవసాని ఉపేందర్‌కు రాజమండ్రిలోని గైడ్ కళాశాలలో నిర్వహించిన తెలుగు మహాసభల్లో ఘన సన్మానం లభించింది. ఈనెల 5,6,7తేదీలలో తెలుగు మహాసభలు జరగగా సభలో నారాయణ బట్టు, వేదికపై ఆయన కవితాగానం చేశారు. ఈ సందర్భంగా ఆంధ్ర సరస్వతి పరిషత్ చైతన్య విద్యాసంస్థలు ఆయనకు ప్రశంసాపత్రం, జ్ఞాపిక అందించి సత్కరించారు. అనంతరం పలువురు కవులు అభినందించారు.

## ఎన్‌పీఎస్ రద్దుచేసి ఓపీఎస్‌ను అమలు చేయాలని రిలేదీక్ష

జనగామ టౌన్, జనవరి 9 (ప్రభాతవార్త) :



కేంద్ర ప్రభుత్వం ఎన్‌పీఎస్ రద్దుచేసి ఓపీఎస్‌ను అమలు చేయాలని డిమాండ్‌చేస్తూ మజ్దూరి యూనియన్ నాయకులు జనగామ జిల్లాకేంద్రంలోని రైల్వేస్టేషన్ ముందు రిలే దీక్షలు చేపట్టారు. మంగళవారం సౌత్‌సెంట్రల్ రైల్వే మజ్దూరి యూనియన్(యాదాద్రి జిల్లా ఆలేరు బ్రాంచ్) చైర్మన్ ఆధ్వర్యంలో రెండవ రోజు జనగామ జిల్లాకేంద్రంలోని రైల్వేస్టేషన్ ముందు టెంట్‌వేసి రిలే నిరాహారదీక్షలు నిర్వహించారు. దీక్షలను ఉదయం పదిన్నర నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు నిర్వహించారు. ఈ రిలే నిరాహారదీక్షలలో సౌత్‌సెంట్రల్ రైల్వే మజ్దూరి యూనియన్ ఆలేరు బ్రాంచ్ సెక్రటరీ డి.ఏలేందర్, జనగామ రైల్వేస్టేషన్ ఉద్యోగులు పదిమంది పాల్గొన్నారు.

## పాఠశాలను ఆకస్మిక తనిఖీ : డిఈఓ

కరకగూడెం,(ప్రభాతవార్త):

మండల పరిధిలోని భట్టుపల్లి, కరకగూడెం జిల్లా పరిషత్ ఉన్నత,పాఠశాలలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖఅధికారి ఎం వెంకటేశ్వర చారిమంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసి,పలు రికార్డులను పరిశీలించారు.అనంతరం పాఠశాల విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలించటం జరిగింది.తొలిమెట్టు ఉన్నతి బోధనలో విద్యార్థులకు ఏ విధమైన బోధన జరుగుతుందో పరిశీలించారు.విద్యార్థులు చదవడం రాయడంలో మంచి పర్ఫామెన్స్ కనబర్చడంతో సంతృప్తి వ్యక్తం చేశారు ఆయ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తెలిపారు.

## అప్పుల బాధతో యువరైతు ఆత్మహత్య

గార్ల, జనవరి9 (ప్రభాతవార్త):



గతరెండు యేండ్లుగా అప్పుతెచ్చి పెట్టుబడిపెట్టి పంటచేతి కందకపోవడంతో మనస్థాపానికి గురై యువ రైతు ఆత్మహత్యకు పాల్పడిన విషాదసంఘటన మంగళవారం మండల పరిధి పుల్లూరు గ్రామంలో జరిగింది. ఎస్సై వీరారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధి పుల్లూరు గ్రామానికి చెందిన చావల వెంకన్న(35) ఒకవైపు వికలాంగుడైనా బిటెక్ వరకు చదువుకున్నాడు. ఉద్యోగాలకు ఎదురుచూడకుండా వ్యవసాయం చేసుకోవాలనే ఉద్దేశ్యంతో గత రెండు సంవత్సరాలుగా లక్షల రూపాయలు అప్పుగా తెచ్చి తన ఎకరంన్నర పోలంలో మిర్చిపంట వేయగా పంటచేతికందే సమయంలో పంటకు తెగుళ్ళు సోకి పాడైపోయిందని, తెచ్చిన అప్పు పెరిగిపోతుందని తీర్చడం ఎలా అని గతకొన్ని రోజులుగా మనస్థాపానికి గురిఅవుతు సోమవారం ఇంటినుండి బయటకు వచ్చి పురుగుల మందుసేవించి వ్యవసాయబావి వద్ద మృతిచెందాడు. మృతుడు వెంకన్నకు బార్య, పిల్లలు పాప, బాబు ఉన్నారు. భార్య సుజాత ఫిర్యాదు మేరకు ఘటన స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించి కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

**మృతుడి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలి:**

ఉన్నత చదువు చదివి వ్యవసాయం చేయాలనే లక్ష్యంగా ఆర్థికంగా లేకపోవడంతో అప్పులు చేసి గత రెండు సంవత్సరాలుగా మిర్చి పంట పండిస్తు అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకొని మృతి చెందిన కుటుంబానికి ప్రభుత్వం 50లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఆర్థికంగా ఆదుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంటలకు తెగుళ్ళు సోకి పంటచేతికందక పోవడంతో అప్పులు పెరిగిపోయాయని మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకోవడంతో ఇంటి పెద్దను కోల్పోవడంతో కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఉందని తక్షణమే ప్రభుత్వం స్పందించి ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## ట్రాక్టర్లకు స్టిక్కర్లు అంటించండి రోడ్డు ప్రమాదాలు నివారించండి

కరకగూడెం,(ప్రభాతవార్త):

రోడ్డు ప్రమాదాలను నివారించడంలో భాగంగా జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో వాహనదారులు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పి రోహిత్ రాజు ఐపిఎస్ ఒక ప్రకటనను విడుదల చేశారని కరకగూడెం ఎస్ఐ రాజారం విలేకరులకు తెలిపారు.ముఖ్యంగా మండల పరిధిలోని ట్రాక్టర్ల యజమానులు ట్రక్కుల వెనుక భాగాన రేడియం స్టిక్కర్లను అంటించి వెనుక నుండి వచ్చే వాహనదారులకు కనిపించే విధంగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.మితిమీరిన వేగంతో వాహనాలను నడుపుతూ సామాన్య ప్రజానికానికి ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించే ఆకతాయిలపై కఠిన చర్యలు తీసుకోవలసిందిగా ఆదేశాలు జారి చేసినట్లు తెలిపారు..ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘిస్తూ నిర్లక్ష్యంగా వాహనాలను నడిపితే కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.రోడ్డు ప్రమాదాలను అరికట్టడంలో పోలీసులు తీసుకునే చర్యలకు ప్రజలంతా సహకరించాలని కోరారు..

# మిర్చి కనీస మద్దతు ధర 25వేల రూపాయలు ప్రకటించాలి

**నర్సంపేట, జనవరి 9, ప్రభాతవార్త**

రైతులు పండించిన మిర్చి పంట క్వింటాకు 25వేల రూపాయల కనీస మద్దతు ధర ప్రకటించి, మార్కెట్ దోపిడిని అరికట్టి రైతాంగాన్ని ఆదుకోవాలని ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమండ్ చేశారు. లేకపోతే రైతుల ఆందోళన చేట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. మంగళవారం అఖిలభారత రైతు సమాఖ్య(ఏఐకెఎఫ్) వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎనుమాముల వ్యవసాయ మార్కెట ్ను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర బాధ్యులు గోనె కుమారసస్వామి, ఏఐకెఎఫ్ జిల్లా అధ్యక్ష కార్య దర్శులు ఎండి ఇస్మాయిల్, కుసుంబ బాబురావు తదితరుల బృందం మిర్చి యార్డు పర్యటించి ధరల పరిస్థితి రైతుల ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొంతమంది రైతులు మిర్చి రేటు తగ్గడంతో తమకు తీవ్రంగా అన్యాయం జరిగిందని నాయకులతో తమ వేదనను వెలిబుచ్చారు. కుంటి సాకులతో ధరలు తగ్గిస్తున్నారని తెలిపారు. అనంతరం పెద్దారపు రమేష్ మాట్లాడుతూ ఆసీయా ఖండంలోనే అతిపెద్ద రెండో మార్కెట్ అయిన ఏనుమా ములలో అంతర్జాతీయ మార్కెట్ అనుగుణంగా మిర్చికి ధర పలకకపోవడం అన్యాయం అన్నారు. కనీసం మార్కెట్లో ప్రకటించిన జెండా పాట ప్రకారంగానైనా రైతులందరి మిర్చి పంటను కొనుగోలు చేయకపోవడం దోపిడికి నిదర్శమని అన్నారు. ప్రకటించిన జండా పాటకు అమలయ్యే ధరకు 8వేల రూపాయల వరకు క్వింటాకు తేడా ఉంటుందన్నారు. మిర్చి రైతుకు ఎకరం పంట పండించడానికి లక్ష 50వేల రూపాయల వరకు పెట్టుబడి అవుతున్నదని దిగుబడి మాత్రం 5 నుంచి 10 క్వింటాల పంట మాత్రమే వస్తున్నదని ఆ రకంగా చూస్తే రైతులు తీవ్రంగా నష్టపోతూ దోపిడి గురవుతూ అప్పుల పాలు అవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మార్కెట్లో యదేచ్ఛగా మిర్చి రైతులు దోపిడి గురవుతున్న మార్కెట్



యంత్రాంగం ప్రభుత్వం చోద్యం చూస్తున్నది తప్ప ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దారుణం అన్నారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు మిర్చి రైతుల గోడును అర్థం చేసుకొని క్వింటా మిర్చి కనీస మద్దతు ధర 25వేల రూపాయలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘాల నాయకులు ఐతం నాగేష్, పరిమళ గోవర్ధన్, రాజు, శ్రీనివాస్, జక్కా అశోక్, అన్నెబోయిన ప్రేమలత, రవి, వీరన్న, బాబు, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి పోటీల్లో సత్తాచాటిన ఉప్పరపల్లి విద్యార్థిని

**చెన్నారావుపేట, జనవరి 9, ప్రభాతవార్త**

క్రీడా పోటీలు, వ్యాసరచన, వంటి అనేక పోటీల్లో ప్రత్యేకతను చాటుకుంటున్న మండలం లోని ఉప్పరపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటుకుంటున్నారు. ఇందులో భాగంగానే మరోసారి పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థిని కాసాని కీర్తిప్రసన్న జాతీయ స్థాయిలో విజేతగా నిలిచింది. వీర్‌గాథ 3.0 కార్యక్రమంలో పాఠశాలకు చెందిన విద్యార్థిని పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటుకున్నట్లు పాఠశాల హెచ్ఎం జయ తెలిపారు. దేశవ్యాప్తంగా కోటి మంది విద్యార్థులు పాల్గొనగా మొత్తంలో వంద మంది ఎంపికయ్యారన్నారు. ఇందులో తెలంగాణ రాష్ట్రం నుండి కేవలం ముగ్గురు విద్యార్థులు



మాత్రమే ఎంపిక కాగా అందులో తమ పాఠశాల విద్యార్థిని కీర్తిప్రసన్న ఉండటం ఎంతో గర్వకారణమన్నారు. కేంద్ర రక్షణ శాఖా మంత్రి విద్యాశాఖ మంత్రి చేతుల మీదుగా విద్యార్థిని త్వరలోనే నగదుతో పాటు బహుమతి అందుకుంటుదన్నారు. ఈ మేరకు పాఠశాలలో విద్యార్థిని మంగళవారం ఘనంగా అభినందించారు. అలాగే గైడ్ టీచర్ కే.రమాదేవితో పాటు జిల్లా రిసోర్స్ పర్సన్‌గా ఉన్న మోటివేటర్ పిన్నింటి బాలాజీరావు, అలాగే ఉపాధ్యాయుడు అమంచ రవికుమార్‌లను వారు అభినందించారు. గ్రామీణ ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని ఇలా జాతీయ స్థాయిలో గెలుపొందడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునిత, శశిధర్, సంతోష్‌కుమార్, బాలాజీరావు, మాధవి, మమత, ఉదయ్‌కుమార్, సుందర్, మురళి తదితరులు ఉన్నారు.

## దళితబంధు వెంటనే అందించాలి



**నల్లబెల్లి, జనవరి 9, ప్రభాతవార్త**

గత ప్రభుత్వం ఎంపిక చేసిన నియోజకవర్గంలోని 1100ల మంది దళిత లబ్ధిదారుల దళిత బందును ప్రస్తుత ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరుతూ స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం ఎంపికైన లబ్ధిదారులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపిటిసి జన్ను జయరావు తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య, బొట్ల పవణ్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో 1100ల మంది దళిత లబ్ధిదారులు ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తి చేసి నల్లబెల్లి మండలంలోని అన్ని గ్రామాల లబ్ధిదారులు 147 మందికి సంబందించిన లాగిన్ ద్వారా జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో దళిత బందు మంజూరి ఐయి ఉందని లబ్ధిదారులకు అందించే సమయంలో ఎన్నికల కోడ్ రావడంతో ఆగిపోయిందని వారు పేర్కొన్నారు. వెంటనే ప్రస్తుత కొత్త ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఉన్న దళిత బందు పతకానికి సంబందించిన డబ్బులను వెంటనే లబ్ధిదారులకు అందజేసే విధంగా ఆదేశాలు ఇవ్వాలని వారు కోరారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసి వినతిపత్రం అందజేశారు. దళితబందు ఎంపికైన లబ్ధిదారులకు అందించక పోయినట్లయితే ఆందోళన కార్యక్రమాలను ఉదృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత నాయకులు, అడ్డ రాజు, బొమ్మకంటి అనిల్, నత్తిశ్యామ్, పరికి నవీన్, రత్నం, బొట్ల శ్రీనివాస్, మిడిదొడ్డి చంద్రు, సారయ్య, దూడల సుమన్, మహేష్, ప్రకాష్, స్వామి, సారయ్య, మొగిళి తదితరులు పాల్గొన్నారు.

## దళితబందు ప్రక్రియను వేగవంతం చేయాలంటూ వినతిపత్రం

**చెన్నారావుపేట, జనవరి 9, ప్రభాతవార్త**

గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన దళిత బంధు రెండవ ఫేజ్ నర్సంపేట నియోజకవర్గంలోని 1100 మంది దళిత లబ్దిదారుల ఆన్లైన్ ప్రిక్రియ పూర్తి చేసి చెన్నారావుపేట మండలంలోని అన్ని గ్రామాల లబ్దిదారులు 150 మందికి జిల్లా కలెక్టర్ లాగిన్‌లో డబ్బులు ఉండగా అంతలోనే అసెంబ్లీ ఎన్నికలో భాగంగా ఎలక్షన్ కోడ్ రాగ ఇట్టి మంజూరి ప్రక్రియ ఆగిపోయింది. కావున ప్రస్తుత ప్రభుత్వం చోరువ చేసి ఆన్లైన్ ఐనా ప్రతి ఒక్క లబ్దిదారునికి వెంటనే ప్రభుత్వం నిధులను విడుదల చేసి గ్రౌండ్ పూర్తి చేసి నిరుపేద దళిత కుటుంబాలను ఆదుకోవాలని కోరుతూ స్థానిక తహసీల్ధార్ ఆఫీస్ ముందు నిరసన తెలిపిన అనంతరం కార్యాలయంలో తహసీల్ధార్ అందుబాటులో లేనందున సీనియర్ అసిస్టెంట్‌కి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో దళిత బంధు లబ్దిదారులు నమిండ్ల సురేష్, సాధు నర్సింగరావు, మంద జనార్ధన్, మదాసి కుమారస్వామి, నర్మెట సాంబయ్య, పసునూరి యాకోబ్, పైస సారంగం, కేశపాక రమేష్, పందిర్ల రాజేందర్, బారేపాక నవీన్, మందుల సాగర్, కొమ్ముల బాలజోజి, భాస్కర్, చిన్ని తదితరులు పాల్గొన్నారు.



# నర్సంపేట వార్త

## కాంగ్రెస్ ప్రభుత్వంలో లక్ష 116లతో పాటు తులం బంగారం

### -నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి

**నర్సంపేట, జనవరి 9, ప్రభాతవార్త**



కాంగ్రెస్ ప్రభుత్వంలో జనవరి 9 తర్వాత పెళ్లి చేసుకున్న ప్రతి అర్హులైన కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ కానుకగా 1లక్ష 116 రూపాయలతో పాటు తులం బంగారం ఇవ్వబోతున్నామని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు. మంగళవారం నర్సంపేట నియోజకవర్గంలో పెళ్లి చేసుకున్న హిందువులకు ముస్లింలకు షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెళ్లి చేసుకున్న ప్రతి కుటుంబానికి శుభాకాంక్షలు తెలియజేసి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి అందజేస్తామని జనవరి 2024లో పెళ్లి చేసుకున్న ప్రతి కుటుంబానికి వారి తల్లిదండ్రులకు ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో భాగంగా ఇచ్చిన హామీ మేరకు లక్ష 116 రూపాయలతో పాటు తులం బంగారం అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణవేణి, తహాసీల్ధార్లు, నర్సంపేట మున్సిపాలిటీ కౌన్సిటర్లు, ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**నర్సంపేట, జనవరి 9, ప్రభాతవార్త**



నర్సంపేట మున్సిపాలిటీ 1వ వార్డుకు చెందిన మేడపల్లి ఉప్పులయ్య మరియు 20వ వార్డుకు చెందిన కీ.శే.పడాల మధుసూదన్‌లు అనారోగ్యంతో మరణించగా వారి మృతదేహాలకి పూలమాలలు వేసి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి వారి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ తక్కలపల్లి రవీందర్ రావు, నర్సంపేట పట్టణ అద్యక్షుడు బత్తిని రాజేందర్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి, కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ములకల సాంబయ్య, మెరుగు సాంబయ్య, లక్కాసు రమేష్, పేరం బాబురావు, పంబీ వంశీకృష్ణ, ములకల మనీష్, శ్రీరామోజు మురళీ, ముత్తినేని వెంకన్న, ఓర్సు సాంబయ్య, మోటం రవి కుమార్, నాడెం నరేష్, గిరగాని రమేష్, డిష్ బాబా, దేశి సాయిపటేల్ తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి మహిళ మృతి

**నెక్కొండ, జనవరి 9, ప్రభాతవార్త**

పురుగుల మందు తాగి ఓ వివాహిత మృతిచెందిన సంఘటన శుక్రవారం నెక్కొండ గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే నెక్కొండ గ్రామంలోని బీసీ కాలనీకి చెందిన సుంకరి వీణమాధురి(34) భర్త నరేష్‌కుమార్ అనుమానాలతో, వేదింపులను తాళలేక గత నెల 30వ తేదిన సాయంత్రం గడ్డి మందు తాగింది. మెరుగైన వైద్యం నిమిత్తం ఎంజీఎంకు తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందినట్లు ఎస్ఐ జానీపాషా పేర్కొన్నారు.

జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# బీజేపీ మతోన్మాద విధానాలను ఎండగట్టాలి

*భూపాలపల్లి, జనవరి09, ప్రభాతవార్త*

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద విధానాలను ఎండగట్టాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ అన్నారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని వంగాల రామస్వామి నగర్‌లో సీపీఎం ప్లీనరీ సమావేశంకు జిల్లా నాయకులు పోలం రాజేందర్, సంఘం ప్రీతి అధ్యక్షత వహించగా రాష్ట్ర నాయకులు జే వెంకటేష్, ఎస్ రమా, పాలడుగు భాస్కర్, బందు సాయిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మాతృ సంస్థ అయిన ఆర్ఎస్ఎస్ ఎజండాను అమలు చేస్తూ మత రాజకీయాలతో మరోసారి అధికారంలోకి రావటానికి మతాన్ని వాడుకుంటుందన్నారు. బీజేపీకి వ్యతిరేకంగా ఏర్పడిన ఇండియా కూటమి ఆయా రాష్ట్రాల పార్టీల వారిగా బలాబలాలను అంచనా వేసి సీట్ల సర్దుబాటుతో ఎన్నికల్లో ఓడించాలన్నారు. పాలకుల ఆర్థిక




విధానం వలన దేశంలో ఆర్థిక అభివృద్ధిలో పేదరికంలో ముందుంన్నదన్నారు. దేశ సంపదలో పది శాతం మంది వద్ద 90 శాతం సంపద కేంద్రీకృతమైందని, దీంతో ఆర్థిక అవాంతరాలు ఏర్పడి పేదరికం మరింత పెరిగిపోతుందన్నారు. బీజేపీ ప్రభుత్వం తెచ్చిన చట్టాలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని గుర్తు చేశారు. రైతులను కూలీలుగా చేసే చట్టాలను వ్యతిరేకించామన్నారు. రాబోయే కాలంలో భూపాలపల్లిలో మహిళా చైతన్య, కార్మిక కర్షక కార్యక్రమలను విజయవంతంగా తీసుకుపోతామని ప్రకటించారు. జిల్లా నాయకులు వెలిశెట్టి రాజయ్య, శ్రీకాంత్, దేవేందర్, రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కోతుల బెడదకు పరిష్కారంకు చర్యలు

*భూపాలపల్లి, జనవరి09, ప్రభాతవార్త*



భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలో కోతుల బెడదల నివారణకు చర్యలు చేపట్టడం కోసం పాలక వర్గం చర్యలు చేపట్టింది. పట్టణంలో కోతుల బెడద మూలంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్న క్రమంలో భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు ఆదేశాల మేరకు కోతులను పట్టించటం కోసం బోనులను సిద్ధం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు ముంజాల రవీందర్, దాట్ల శ్రీనివాస్, ఉడుత మహేందర్, కమీషనర్ అనిల్‌కుమార్ తదితరులు పాల్గోన్నారు.

## నేడు ఉచిత వైద్య శిభిరం

*భూపాలపల్లి, జనవరి09, ప్రభాతవార్త*

భూపాలపల్లి పట్టణంలోని కేకేఎంఎస్ ప్రసాద్ హాస్పటల్‌లో బుధవారం ఉచిత వైద్య శిభిరం నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజర్ కుసుమ శ్యాంప్రసాద్ మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని హెచ్‌పి పెట్రోల్ పంపు పక్కన గల హాస్పటల్‌లో గుండె సంబందిత, ఎముకలు, కీళ్లు, మోకాళ్ల నొప్పులకు, కంటి సమస్యలు, గర్భిణీ స్త్రిలకు ప్రముఖ వైద్యులతో ఉచితంగా పరీక్షలు నిర్వహించటం జరుగుతుందని వెల్లడించారు. మెడికేర్ జనరల్ ఆసుపత్రి, కోలంబో మెడికల్ కాలేజి వరంగల్ వారి సహకారంతో ఉచిత వైద్య శిభిరంను భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు ప్రారంభిస్తారని తెలిపారు. ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రామా శ్రీనివాస్ మృతి పట్ల సంతాపం

*భూపాలపల్లి, జనవరి09, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర పద్మశాలీ సంఘం వ్యవస్థాపక అద్యక్షులు రామా శ్రీనివాస్ మృతి పట్ల జయశంకర్ భూపాలపల్లి జిల్లా నాయకులు పలువురు సంతాపం ప్రకటించారు. పలు సేవా, సామాజిక కార్యక్రమాలు చేసిన రామా శ్రీనివాస్ సేవలు మరవలేనివని, ఆయన మృతి పట్ల ప్రగాడ సంతాపం ప్రకటించిన వారిలో ఎలగొండ రాజేంద్రప్రసాద్, అడ్డగట్ల శ్రీధర్, శేఖర్‌నానీ, క్యాతం అనిల్‌కుమార్, ధశరధం తదితరులు ఉన్నారు.

## జాతీయ స్దాయి క్రీడా పోటిలకు ఎంపిక

*మొగుళ్ళపల్లి,జనవరి9,ప్రభాతవార్త :*

ఈ నెల12,1314 న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడలో జరగనున్న షూటింగ్ బాల్ సౌత్‌జోన్ జాతీయ స్దాయి క్రీడా పోటిలకు మండలంలోని మొట్లపల్లి ఉన్నత పాఠశాల విద్యార్ధులు ఎంపికైనట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్.కుమారస్వామి తెలిపారు.జాతీయ స్దాయికి ఎంపికైన విద్యార్దులు జయ అదిత్య,ఎండి రజాక్,జన్నే హర్ష లను,విద్యార్ధులు ఉత్తమ ప్రతిభ కనపరిచే విదంగా తర్ఫీదు ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుడు జి,రాజయ్యను మంగళవారం పాఠశాల ఉపాధ్యాయ బృందం,తోటి విద్యార్ధులు అబినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరసింహ స్వామి, సదానందం, ఉమారాణి,శ్రీదర్,మదుసుదన్ తదితరులు పాల్గోన్నారు.



## నూతన సంవత్సరం క్యాలండర్ ఆవిష్కరణ

*భూపాలపల్లి, జనవరి09, ప్రభాతవార్త*



తెలంగాణ పద్మశాలీ ఉద్యోగుల సంఘం 2024 జయశంకర్ భూపాలపల్లి జిల్లా నూతన సంవత్సర క్యాలండర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. పట్టణంలోని మంజూర్‌నగర్ బంగ్లా ఏరియాలో జరిగిన కార్యక్రమంకు జిల్లా అద్యక్షులు కొలిపాక శ్రీనివాస్ అద్యక్షత వహించగా రాష్ట్ర అద్యక్షులు ఈగ వెంకటేశ్వర్లు ముఖ్య అతిధిగా హాజరు కాగా విశిష్ట అతిధులుగా చేరుపల్లి కృష్ణప్రసాద్, వంగరి శ్రీధర్, సాయిని సతీష్‌కుమార్, డి నాగరాజు, కొండా రాజ్‌కుమార్, నల్ల మదు, బి కృష్ణప్రసాద్, పిట్ట సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈగ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పద్మశాలీల అభివృద్ధికి ఉద్యోగులు తమ సేవలను విస్తరించాలని, అలాగే క్రమశిక్షణతో పనిచేసి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమలో రాష్ట్ర ఉపాద్యక్షురాలు పిట్ట ఉమాదేవి, జిల్లా ప్రధాన కార్యదర్శి బిట్ల రాజారవితేజ, కోశాధికారి వంగ కుమారస్వామి, ఉపాద్యక్షులు కుసుమ సుధాకర్, చిందం దయాకర్, దుంప రాజు, పాసికంటి రవికిరణ్, శకుంతలాదేవి, దాసి విశ్వనాధం, తన్నీరు ప్రకాష్, పేరాల రవి, కిరణ్‌కుమార్, కొలిపాక ప్రసాద్, తుల అనిల్, ఆడెపు సంతోష్‌కుమార్, బేతి వెంకటేశ్వర్లు, కందకట్ల సురేష్, తుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ పార్కులో ఓపెన్ జిమ్

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 9 :*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీ కాలనీ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పార్కు నందు నూతనంగా ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తున్నారు. మణుగూరు ఏరియా కాలనీ వాసులు వ్యాయామం చేసుకునే వీలుగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పార్కు నందు ఓపెన్ జిమ్ ఏర్పాటు చేసేందుకు అవసరమైన పరికరాలు తీసుకువచ్చి పనులు ప్రారంభించారు. ఆయా కాలనీల వాసులు ఉదయం, సాయంత్రం వేళలో వాకింగ్ చేసేందుకు పార్కుకు వస్తుంటారు. వాకింగ్ అనంతరం ఓపెన్ జిమ్‌లో వ్యాయామం చేసేలా అన్ని ఏర్పాట్లు ఏరియా జీఎం దుర్గం రామచందర్ పర్యవేక్షణలో పరికరాలు అమర్చుతున్నారు. త్వరలో మణుగూరు ఏరియా సీఈఆర్ క్లబ్ నందు సుమారు రూ.12లక్షల వ్యయంతో మరో జిమ్ ఏర్పాటు కానున్నట్లు ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఏరియా అధికారులు తెలిపారు.

## ఈ నెల 13న ప్రజాభవన్ ప్రారంభం

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 9 :*

ఈ నెల 13న పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ఉదయం 9 గంటలకు మణుగూరు మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం(ప్రజాభవన్) ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే పాయం క్యాంపు ఆఫీసు నుండి ఒక ప్రకటనలో మంగళవారం తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## డీఎంఎఫ్‌టీ నిధులు దుర్వినియోగం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

*కొత్తగూడెం, జనవరి 9 - ప్రభాతవార్త:*

సింగరేణిలో డీఎంఎఫ్‌టీ నిధులు దుర్వినియోగం చేరసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ పార్లమెంట్ జోనల్ ఇంచార్జి యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పార్టీ శ్రేణులతో కలిసి సీఎండీ బలరాంను కలిసి అభినందనలు తెలిపారు. డీఎంఎఫ్‌టీ నిధులు అవతవకలపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందించారు. ఈ కార్యర్రకమంలో సాయి, శనిగరపు నిరంజన్‌కుమార్, అల్లకొండ శరత్, నాని పాల్గొన్నారు.

## సింగరేణి అభివృద్ధి, కార్మికుల సంక్షేమానికి సమ ప్రాధాన్యత

*కొత్తగూడెం, జనవరి 9 - ప్రభాతవార్త:*

సింగరేణి సంస్థ అభివృద్ధి, కారఇ్మకుల సంక్షేమం రెండింటికీ సమ ప్రాధాన్యతను ఇస్తూ గుర్తింపు సంఘం బాధ్యతను, నెరవేరుస్తామని గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్‌లు స్పష్టం చేశారు. మంగళవారం శేషగిరిభవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గడిచిన ఆరేళ్ల బీఆర్ఎస్ అనుబంధ టీబీజీకేఎస్ హయాంలో కార్మికులకు ఎలాంటి అన్యాయం జరగకపోగా పైరవీలతోనే కాలం వెళ్లదీశారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వంగా వెంకట్, వీరస్వామి, వట్టికొండ మల్లికార్జున్‌రావు, రమణమూర్తిలు పాల్గొన్నారు.

## వేణుగోపాలస్వామి ఆలయంలో ధనుర్మాస పూజలు

*చంద్రుగొండ, జనవరి 9 - ప్రభాతవార్త:*

మండలంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో మంగళవారం ధనుర్మాసం 24వ రోజును పురస్కరించుకొని గోదాదేవి అమ్మవారికి ముత్యాలహారతి సమర్పణ జరిగింది. ఈ సందర్భంగా గోదాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు బోడెం వెంకన్నశాస్త్రీ ఆధ్వర్యంలో పూజలు చేశారు. ముత్యాల హారతికి పూజలు నిర్వహించి అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రముఖ వ్యాపారి కుక్కడపు హరిబాబు దంపతులు పాల్గొన్నారు.



# సేవకు మారుపేరు వాసవిక్లబ్

### -సేవా దాతృత్వానికి నిదర్శనం ఆర్యవైశ్యులు

మరిపెడ,జనవరి9,(ప్రభాతవార్త

సేవకు మారుపేరు వాసవిక్లబ్ అని, వాసవిక్లబ్ వారు సమాజానికి చేసే సేవలు శాశ్వతంగా నిలిచేలా ఉండాలని వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ జాయింట్ సెక్రటరీ దొడ్డ మోహన్‌రావు, రాష్ట్ర ఐకా చైర్మన్ మచ్చ శ్రీనివాస్‌లు అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ కేంద్రంలోని వాసవిక్లబ్ కార్యాలయంలో నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వాసవిక్లబ్ మండల అధ్యక్షులుగా గర్రెపెల్లి వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా ఉల్లి విజయ్‌కుమార్, కోశాధికారిగా వంగవీటి కిరణ్, ఆర్గనైజింగ్ సెక్రటరిగా గర్రెపెల్లి నగేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ప్రమాణా స్వీకారోత్సవాన్ని నిర్వహించారు. ఈ



సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ జన్మాంతం సేవకు నిదర్శనం ఆర్యవైశ్యులు అని, సమాజానికి ఏం చేశామని ఆలోచించకుండా ఏం చేయాలని ఆలోచించే వారే ఆర్యవైశ్యులు అన్నారు. సేవ చేయడం ఆర్యవైశ్యుల బాధ్యత అని వాసవిమాత ఆశీస్సులు నూతన కమిటీపై ఉంటాయన్నారు. నూతన కార్యవర్గం నూతన ఆలోచనలతో సేవా కార్యక్రమాల్లో దూసుకెళ్లాలన్నారు. అన్నివర్గాల ప్రజలకు సేవలందిస్తూ ప్రజల గుండెల్లో సుస్థిరస్థానం సంపాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వి.నాగేశ్వర్‌రావు, ఉప్పల రాంబాబు, డి.నాగేశ్వర్‌రావు, వి.భరత్‌కుమార్, టి.వెంకటరామారావు, జానకిరామయ్య, శ్రీనివాస్, రామ్మోహన్‌రావు, జి.శ్రీనివాస్, వి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## జల్సా సభను విజయవంతం చేయాలి



మరిపెడ,జనవరి9,(ప్రభాతవార్త

ఈ నెల 17న మహబూబాబాద్‌జిల్లా మరిపెడ మండలకేంద్రంలోని మదర్సా-యే-అరబియా ఇమ్దాదుల్ ఉలూమ్‌లో నిర్వహించనున్న జల్సా బహిరంగ సభను విజయవంతం చేయాలని మదర్సా ప్రిన్సిపాల్ బది ఉజ్జమా కోరారు. మంగళవారం కమిటీ సభ్యులతో కలసి వాల్‌పోస్టర్‌లను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జనవరి 17న ఈ బహిరంగ సభకు ఉత్తరప్రదేశ్ లక్నో మదర్స దారుల్ ప్రిన్సిపాల్ హజరత్ మౌలానా అబ్దుల్ అలీం, ఫరూఖ్ సాహెబ్, తెలంగాణకు చెందిన మౌలానా హర్షద్ అలీ సాహెబ్ ఖాస్మి, మౌలానా అబ్దుల్ ఖాదర్‌సాహెబ్ రాషాది, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మహత్తరం జనాబ్ నూర్ మోహమ్మద్ సాహెబ్‌లు ముఖ్య అతిథిలుగా పాల్గొంటారని తెలిపారు. ఈ సభకు జిల్లా నలుమూలల నుండి ముస్లిం సోదరులు పెద్దసంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాకుబ్‌జాని, అబ్బాయిపాలెం జాని, మహ్మద్ రఫీ, సయ్యద్ లతీఫ్, సబ్బార్, మహమూద్ పాల్గొన్నారు.

## గిరిజన ఆశ్రమ పాఠశాల తనిఖీ



మహబూబాబాద్ రూరల్,జనవరి9,(ప్రభాతవార్త

గిరిజన సంక్షేమ కమిషనర్ ఆదేశానుసారం సీనియ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు డిసిఎస్ శర్మ ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని ముత్యాలమ్మగూడెం గిరిజన ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేశారు. వివిధ పాఠశాలల నుండి వచ్చిన విషయ నిపుణులు వెంకన్న, హిరాసింగ్, అనురాధ, రమణ, హరినాధ్, భద్రులాల్, పాపయ్య, స్పోర్ట్స్ ఆఫీసర్ మోహన్ పాఠశాలలోని బోధన తీరును, విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. పిల్లల రాతపుస్తకాలు, పరీక్షల మూల్యాంకనం గురించి తెలుసుకున్నారు. కార్యాలయ రికార్డులను తనిఖీ చేశారు. విద్యార్థులకు అందించే భోజన, వసతి సదుపాయాలను పరిశీలించారు. ఇట్టి పూర్తి నివేదికను కమిషనర్ కార్యాలయానికి పంపినట్లు డిసిఎస్ శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం ఐలబోయిన భాగ్యమ్మ, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వీరభద్రస్వామిని దర్శించుకున్న చేవెళ్ల రవి



కురవి,జనవరి9,(ప్రభాతవార్త

భద్రకాళి సమేత వీరభద్రస్వామి వారిని ప్రముఖ కమెడియన్ చేవెళ్ల రవి (బిత్తిరిసత్తి) మంగళవారం దర్శించుకున్నారు. ఈసందర్భంగా స్వామివారికి, అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ సాంప్రదాయం ప్రకారం ఈవో సత్యనారాయణ అతన్నిసన్మానించారు. అనంతరం నాయీ బ్రాహ్మణుల ఆధ్వర్యంలో బిత్తిరిసత్తి పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రవి, నర్సయ్య, వీరేందర్, కృష్ణ, సూరి, పలునాయక్, నాయీ బ్రాహ్మణులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు

మహబూబాబాద్,జనవరి9,(ప్రభాతవార్త



మున్సిపాలిటి పరిధిలో వ్యక్తి వడియాల సంతోష్‌కుమార్ అదృశ్యంపై కేసు నమోదైంది. అతని బార్య వడియాల శోభారాణి కథనం ప్రకారం మున్సిపాలిటి పరిధిలోని ఇల్లందు బైపాస్‌లో నివాసం ఉంటున్నామని సోమవారం రాత్రి పనులు ముగించుకొని రాత్రి పడుకున్నామని ఉదయం 5గంటల ప్రాంతంలో లేచి చూసేసరికి తన భర్త సంతోష్‌కుమార్ ఇంట్లో లేకపోయేసరికి పనిమీద బయటకు వెళ్లాడనకున్నామన్నారు. సాయంత్రం వరకు రాకపోయేసరికి బంధువుల ఇండ్లలో వెతుకగా ఎవరు రాలేదని చెప్పడంతో పోలీసులకు పిర్యాదు చేసినట్లు ఆమె తెలిపారు. చామచాయ రంగు కలిగి ఉంటాడని, కోలమొకం, గడ్డంతోఉంటాడని, 5.4పీట్ల ఎత్తు ఉంటాడని తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పెండింగ్ చలానాల చెల్లింపునకు నేడు చివరి రోజు :సిఐ శివప్రసాద్

పినపాక, జనవరి 09, (ప్రభాతవార్త

వాహనదారులు తమ వాహనాలపై ఇప్పటి వరకు ఉన్న చలానాలను రాయితీతో చెల్లించే చివరి తేదీ నేటితో ముగియనుందని ఏడూళ్ల బయ్యారం సర్కిల్ ఇన్స్‌పెక్టర్ శివప్రసాద్ మంగళవారం తెలిపారు. జనవరి 10వ తేదీతో పెండింగ్ చలానాలపై రాయితీతో కూడిన సమయం ముగుస్తున్నందున వాహనదారులు సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. గడువు ముగిసిన తర్వాత ఎంత చలానా ఉందో అంత వాహనదారులు చెల్లించాల్సి ఉంటుందని, కాబట్టి పెండింగ్‌లో ఉన్న చలానాలను వాహనదారులు మీ సేవ సెంటర్‌లో, మొబైల్ యాప్‌లో కూడా చెల్లించవచ్చని తెలిపారు.

# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## యువత అవకాశాలను అందిపుచ్చుకోవాలి



మహబూబాబాద్‌నెహ్రూసెంటర్,జనవరి9,(ప్రభాతవార్త

నేటి కంప్యూటర్ కాలంలో యువత అవకాశాలను అందిపుచ్చుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ బి.వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మై భారత్ వికసిత్ భారత్ అనే అంశంపై నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్ అధ్యక్షతన జిల్లాస్థాయి ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ ప్రిన్సిపల్ మాట్లాడుతూ నెహ్రూ యువకేంద్రం ద్వారా యువత అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలను అదిరోహించాలని అన్నారు. పై అంశంపై నిర్వహించిన పోటీలో బి.నవ్య జిల్లాస్థాయి విజేతగా నిలువగా ఆమెను రాష్ట్రస్థాయి పోటీలకు పంపనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యన్.రంగారెడ్డి, వి.రాజేందర్, సత్యనారాయణ, గొంగళ్ళ అశోక్, అలువాల తేజస్వి, సుజిత్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలసిన ఆర్యవైశ్య సంఘం నాయకులు



మహబూబాబాద్,జనవరి9,(ప్రభాతవార్త

మహబూబాబాద్ జిల్లానూతన కలెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన అద్వైత్‌కుమార్‌సింగ్‌ను మంగళవారం మున్సిపల్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యసంఘం నాయకులు నాళ్ల నర్సింహారావు, చిందిరాల జ్ఞానేశ్వర్, బోనగిరి గిరిధర్‌గుప్తా, బోనగిరి ప్రసాద్, జంగాల సదాశివుడు, యిమ్మడి కృష్ణమూర్తి, శ్రీరామ్ ప్రసాద్, కొత్త సోమన్న, నాళ్ల వేణు తదితరులు పాల్గొన్నారు.

## పాస్టర్ల నూతన కమిటీ ఎన్నిక



మరిపెడ,జనవరి9,(ప్రభాతవార్త

మరిపెడ మండల పాస్టర్స్ నూతన కమిటీ పరలోక క్రీస్తుకృపా ప్రార్ధన మందిరం నందు మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రసిడెంట్‌గా సూరబోయిన దావీదు, వైస్ ప్రసిడెంట్ ఐ.దేవరాజు, సెక్రటరీ కే.దేవసహాయం, జాయింట్ సెక్రటరీ జి.ప్రభాకర్,ట్రెజరర్ ఎస్ రవి సాగర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ వస్రంనాయక్, రాజేష్, సల్మాన్, సలహా దారులు పాస్టర్ సిహెచ్ రామాచారి, ఈ.భాస్కర్, ఎస్.పీటర్, ఉప్పల జాషువా, మండల పాస్టర్ల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## కురవి ఆలయంలో తలనీలాల వేలంపాట

కురవి,జనవరి9,(ప్రభాతవార్త

భద్రకాళిసమేత వీరభద్రస్వామి ఆలయంలో మంగళవారం భక్తులు సమర్పించే తలనీలాలు వేలం పాడారు. దేవాదాయ ఇన్స్పెక్టర్ నందనం కవిత, ఈవో సత్యనారాయణల ఆధ్వర్యంలో వేలంపాట జరుగగా టెండరుదారులు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాలకు చేయూత అందించాలి

తొర్రూరు,జనవరి 09,ప్రభాతవార్త

సేవా కార్యక్రమాలకు స్థానికులు చేయూత అందించాలని మాజీ పీఏసీఎస్ చైర్మన్ కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి,హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఇంచార్జ్ హనుమాండ్ల తిరుపతి రెడ్డిలు అన్నారు.శివ యాద్ మెమోరియల్ చారిటబుల్ అన్నారు.ట్రస్ట్ అధ్యక్షురాలు పల్లకొండ రజిత జన్మదినాన్ని పురస్కరించుకొని పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు.మంగళవారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో రజిత ఆధ్వర్యంలో అనాథ ముస్లిం విద్యార్థులకు దుప్పట్లు,నోటు పుస్తకాలు, ఇతర విద్యా సామాగ్రి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి,తిరుపతి రెడ్డి లు మాట్లాడుతూ కాలం చేసిన వారంతా కారణజన్ములను,వారి ఆశయ సాధనకు కుటుంబ సభ్యులు నడుం బిగించడం గర్వకారణమని తెలిపారు. ఎన్నేళ్లు బతికామన్నది ముఖ్యం కాదని ఎంతమంది గుండెల్లో స్థానం పంపాదించమన్నది ముఖ్యమని



తెలిపారు.నడిగడ్డ యాదగిరి,శివానీలు సమాజ హితం కోసం పాటు పడ్డారని గుర్తు చేశారు.వారి ఆశయాల బాటలో రజిత ముందుకు సాగడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అనుమాండ్ల నరేందర్ రెడ్డి,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,కాంగ్రెస్ మండల నాయకులు అనుమాండ్ల నరేందర్ రెడ్డి,శివయాద్ ట్రస్ ట గౌర అధ్యక్షులు జలకం శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి నడిగడ్డ శ్రీశాంత్,కోశాధికారి స్వప్న,ఉపాధ్యాక్షులు మల్లయ్య ప్రతినిధులు యాకమ్మ, ఆది, శ్రావణి,రాజు,భరత్,సౌమిత్,ఎరుకల మహిళా సంఘం అధ్యక్షురాలు శంకరమ్మ జిల్లా ఉపాధ్యక్షురాలు రమ,నడిగడ్డ నాగలక్ష్మి, నడిగడ్డ మానస, సావిత్రమ్మ, నాగమ్మ,బుచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు వార్త

## నోపా క్యాలండర్ ఆవిష్కరణ

నెల్లికుదురు,జనవరి 9, ప్రభాతవార్త



నాయి బ్రాహ్మణ అఫీసియల్స్ అండ్ ప్రొఫేషనల్స్ అసోసియేషన్ (నోపా) 2024 నూతన సంవత్సర క్యాలేండర్‌ను మండల కేంద్రంలోని ఓ పంక్షన్‌హాల్‌లో మండల కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర,జిల్లా,వివిద మండలాలకు చెందిన నోపా నాయకులతో ఆవిష్కరించినట్లు మండల అధ్యక్షులు కుమ్మరికుంట్ల మౌనేందర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు నరేందర్,నారాయణ,జిల్లా అధ్యక్షులు క్రిష్ణప్రసాద్‌లతోపాటు జిల్లాలోని వివిద మండలకు,వివిద జిల్లాలకు చెందిన నోపా నాయకులు,మండలానికి చెందిన నాయకులు ఎలకంటి గణేష్, మస్కపురి రమేష్,ఎడ్ల రమేష్,నాగబెల్లి క్రిష్ణ, ఉపేందర్, కుమ్మరికుంట్ల లక్ష్మన్,మస్కపురి జెన్నయ్య,ఉప్పలయ్యలతోపాటు పలువురు పాల్గొన్నారు.

## బ్రాహ్మణుల సంక్షేమానికి కృషి చేయాలి

తొర్రూరు,జనవరి 09,ప్రభాతవార్త



బ్రాహ్మణ సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలని బ్రాహ్మణ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి వింజమూరి సుధాకర్ ప్రభుత్వాన్ని కోరారు.మంగళవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలో బ్రాహ్మణ సంఘం ఆశ్యంలో నూతన సంవత్సర డైరీ కార్యలెండర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బ్రాహ్మణ సంఘం రాష్ట్ర నాయకులు కాకిరాల హరిప్రసాద్ తో కలిసి సుధాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత వ్ం అమలు చేయనున్న అన్ని సంక్షేమ పథకాలను అర్హులైన బ్రాహ్మణులందరికీ అందించాలని కోరారు.విదేశాలకు ఉన్నత విద్య కోసం వెళ్లే విద్యార్థులకు ప్రత్యేక నిధులు బ్యాంకు రుణాలు.గ్రామాల్లోని వివిధ ఆలయాల్లో పనిచేస్తున్న అర్చకుల కు ధూప దీప వైవేద్యాల వేతనాలను ప్రతి నెల విడుదల చేయాలని కోరారు.రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహాయ సహకారాలతో మరింత అభివృద్ధి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం తొర్రూరు మండల అధ్యక్షుడు ఓలేటి లక్ష్మణ చార్యులు నియోజకవర్గ కోశాధికార ఓలేటి వెంకటాచార్యులు,బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు వి కృష్ణమోహన్,అలహరి శ్యాంసుందర చార్యులు పి.గురు ప్రసాద్ రేణికుట్ల శివశర్మ బ్రాహ్మ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ కంటి వైద్య పరీక్షలు

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 9 :

మణుగూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని పగిడేరు గ్రామం నందు ప్రభుత్వ పాఠశాల ఆవరణలో కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. కంటి వైద్యులు డాక్టర్ సంజీవరావు కంటి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. సుమారు 100 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 45 మందికి కంటి చూపు సరిగా లేనందున కళ్లజోళ్లు అవసరమని వైద్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో పగిడేరు సర్పంచు తాటి సావిత్రి, మాజీ సర్పంచ్ తాటి బిక్షం, లయన్స్ క్లబ్ అధ్యక్షులు గాజుల పూర్ణచందర్, ముత్తంశెట్టి నాగేశ్వరరావు, గాజుల రమేష్‌కుమార్, డాక్టర్ దుస్సా సమ్మయ్య, కె.చంద్రమోహన్, అడబాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో దీపోత్సవం

గార్ల, జనవరి9 ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో శ్రీలక్ష్మీనారాయణ స్వామి, గోదాదేవి, లక్ష్మీదేవి అమ్మవారులకు భక్తిశ్రద్ధలతో వైభవంగా దీపోత్సవం జరిగింది. ధనుర్మాసోత్సవాలలో భాగ ంగా ప్రతియేటా ఆనవాయితీ ప్రకారం ఆలయంలో శ్రీలక్ష్మీనారాయణ స్వామి, గోదాదేవి, లక్ష్మీదేవి అమ్మవారులకు మంగళవారం సాయంత్రం వంశపారంపర్య ఆలయ అర్చకులు కాందూరి లక్ష్మీనారాయణ చారీలు మహిళా భక్తులతో దీపాలు వెలిగించి దీపోత్సవం నిర్వహించారు. ముందుగా గోదాదేవి సమేత లక్ష్మీనారాయణ స్వామి, గోదాదేవి, లక్ష్మీదేవి అమ్మవారులను మంత్రోత్సరణాల నడుమ ప్రత్యేక అభిషేకాలు చేసి, పట్టు వస్త్రాలు సమర్పించి, పూలమాలతో వైభవంగా అలంకరించి మంగళవాయిద్యాల నడుమ వేదమంత్రాల మంత్రోత్సరణాలతో పూలమాలలతో అలంకరించిన పూజామండపంలోకి వేంచేపుచేసినారు. భక్తులు పుల్లఖండం మాధవరావు అనంతలక్ష్మీ దంపతులు దీపోత్సవానికి కావాల్సి న నూనే, వత్తులను అందించారు. ముందస్తుగా అర్చకులు శ్రీ కారం నామాలు, శంఖుచక్రాలు, ఓంకారం, స్వస్తిక్ ఆకృతిలో దీప ప్రమిదలను వెలిగించి అమ్మ వారులకు లక్ష్మీ కుంకుమ పూజలు నిర్వహించి, మంగళహారతులు అందించారు. ఈసందర్భంగా భక్తులతో అన్టివ్వలగం అళన్థాయ్ అనే పాశరాన్ని నామస్మరనాన్ని స్థుతించే విధంగా పాడించారు. ఈసందర్భంగా పాశుర విశిష్టతను దీపోత్సవం చేయడానికి పాశుర విశిష్టతను భక్తులకు అర్చకులు వివరించారు. పాల్గొన్న భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు భక్తిపరవశంతో కుంకుమ పూజలతో పాటు దీపోత్సవంను ఘనంగా నిర్వహించారు. అమ్మవారి నామస్మరణాలతో ఆలయం మారుమ్రోగింది. అనంతరం అమ్మవారికి మంగళహారతులు అందించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈకార్యక్రమంలో పబ్బిశెట్టి తరంగిణి, పుల్లఖండం ఉమా, మణిమాల, కాందూరి లక్ష్మీ, పుల్లఖండం కవిత, కంఠంలక్ష్మీ, పుల్లఖండం పార్వతి, భక్తజన మండలి జక్కుల పాండురంగారావు, తదితరులున్నారు.

## ప్రతి ధరఖాస్తును క్షుణంగా పరిశీలించాలి : ఆర్డిఓ

నెల్లికుదురు/నర్సింహులపేట/ పెద్దవంగర,జనవరి 9, ప్రభాతవార్త



కాంగ్రేస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రజాపాలన గ్రామసభల ద్వార స్వీకరించిన ప్రతి ధరఖాస్తును క్షుణంగా పరిశీలించి డాటా ఎంట్రీ చేయాలని తొర్రూరు అర్డీఓ నర్సింహారావు అధికారులకు సూచించారు. మంగళవారం తొర్రూరు డివిజన్‌లోని నెల్లికుదురు, నర్సింహులపేట,పెద్దవంగర మండలాల్లో ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజలనుండి స్వీకరించిన ధరఖాస్తుల దారుల నుండి వచ్చిన డాటా ఎంట్రీ కేంద్రాలను ఆయా మండలాల్లో పరిశీలించారు.అయా కార్యక్రమాల్లో అయా మండలాల్లో నెల్లికుదురు తహశీల్దార్ కోడిచింతల రాజు,ఎంపిడిఓ శేషాద్రీ, నర్సింహులపేట తహశీల్దార్ వివేక్,ఎంపిడిఓ భారతి,ఎంపిఓ సోంలా నాయక్ పెద్దవంగర తహశల్దార్ తహశీల్దారు వి.మహే?దర్, ఎ?పిడివో వేపాలగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పిఅర్‌టియు లక్ష్యం ఉపాద్యాయుల సమస్యల పరిష్కారం

నర్సింహులపేట,జనవరి 9, ప్రభాతవార్త

ఉపాద్యాయుల సమస్యల పరిష్కారానికి పిఅర్‌టియు లక్ష్యంతో పనిచేస్తుందని అ సంఘం మండల అధ్యక్షులు పూర్ణచందర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో పిఅర్‌టియు టిఎస్ మండల టెబుల్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ... ఉపాద్యాయుల సమస్యలు అనునిత్యం గుర్తిస్తు ఎప్పుడికప్పుడు సమస్యల సాధనకోసం కృషిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ ఎచ్‌ఎం రామోహాన్‌రావు,పెద్దనాగారం కాంపెక్సు ఎచ్‌ఎం జానకి,మండల ప్రధాన కార్యదర్శి కొండ సంజీవ, సంఘు బాద్యులు వెంకటయ్య, వెంకట్‌రెడ్డి, నగేష్,రాజు, లచ్చు,ప్రసాద్,వీరేందర్,కరణాకర్,సంధ్యారాణి,రజిత,పూల్‌సింగ్,మహేం దర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విలీన బహిరంగసభకు తరలి రావాలి

గూడూరు, జనవరి 9, ప్రభాతవార్త

దేశంలో పెరుగుతున్న ఫాసిస్టు ధోరణులను అడ్డుకొని ప్రజాస్వామ్య, లౌకిక విలువలను కాపాడేందుకు దేశంలోని మూడు విప్లవ పార్టీలు ఐక్యం అవుతున్నాయని, ఈ క్రమంలో మార్చి 3న ఖమ్మం నగరంలో నిర్వహించనున్న విలీన బహిరంగ సభకు పెద్దెత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని సిపిఐఎంఎల్ ప్రజాపంథా జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి కోరారు. గూడూరులో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం ప్రజా ఆస్తులను తమ మిత్రులైన అదాని, అంబానీలకు గంపగుత్తగా అప్పజెప్పే ప్రయత్నం జరుగుతున్నదని ఆరోపిం



చారు. మతాన్ని రాజకీయాలకు వాడుకుంటూ దేశంలో మతపరమైన వైషమ్యాలు సృష్టిస్తున్నారన్నారు. మోడీ ప్రభుత్వం సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఎందుకు ఇవ్వలేదనే విషయాన్ని నేటి యువత ప్రశ్నించాలన్నారు. అదేవిధంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలముందు హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేసారు. ఈ ప్రభుత్వం గత పదేళ్లుగా అహంకార పూరితంగా కెసిఆర్ అనుసరించిన విధానాలను అనుసరించవద్దని కోరారు. సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా, రెవెల్యూషనరీ పిసిసి, సిపిఐఎంఎల్ పార్టీలు విలీనం అవుతున్న క్రమంలో ఖమ్మంలో మార్చి 3 నుండి 5 వరకు బహిరంగసభ, మహాసభలు జరగనున్నాయని రవి తెలిపారు. ఈ సమావేశంలో ఎఐకెఎంఎస్ రాష్ట్ర నాయకుడు ఉమ్మగాని సత్యం, ప్రజాపంథా కేసముద్రం మండల సహాయ కార్యదర్శి పైండ్ల యాకయ్య, నాయకులు ఈరెల్లి మల్లేష్, కొమురమల్లు, రాజు, పిడిఎస్‌యు రాష్ట్ర నాయకుడు అలువాల నరేష్ పాల్గొన్నారు.

# క్రీడోత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

**నేడు ప్రారంభించనున్న అతిథులు**

గూడూరు, జనవరి 9, ప్రభాతవార్త

మండలంలోని మట్టెవాడ గ్రామంలో అక్కడి కొమురంభీం యూత్ ఆధ్వర్యంలో ఈనెల 10 నుండి నిర్వహించనున్న అంతర్‌జిల్లా క్రీడోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేసారు. యూత్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల స్థాయి కబడ్డీ, వాలీబాల్ క్రీడోత్సవాలు నిర్వహించనున్న క్రమంలో ఆ దిశగా ఏర్పాట్లన్నీ పూర్తి చేసి క్రీడలకు సిద్ధం చేసినట్లు యూత్ సభ్యులు తెలిపారు.



అదేవిధంగా మానుకోట, గూడూరు, బయ్యారం, కొత్తగూడ, గంగారం మండలాల స్థాయి షటిల్ క్రీడలను కూడా ఈ క్రీడోత్సవాలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర మంత్రి సీతక్క, మానుకోట ఎమ్మెల్యే మురళీనాయక్‌లు క్రీడోత్సవాల ప్రారంభ వేడుకలకు హాజరు కానున్నట్లు వారు తెలిపారు. ఇప్పటి వరకు కబడ్డీ 50 టీములు, వాలీబాల్‌కు 60 టీములు తమ పేర్లు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. క్రీడోత్సవాల్లో గెలుపొందిన టీములకు ప్రథమ, ద్వితీయ బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఇంకా ఆసక్తి గల క్రీడాకారులు ఎవరైనా ఉంటే ఈ క్రీడోత్సవాలలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించాలని యూత్ ప్రతినిధులు సోలం ప్రవీణ్, ఈసం మహేష్, కోరం రాజేష్, ఆగబోయిన కిషోర్, రేగ నరేష్, రంజిత్‌లు కోరారు.

# బాలికోన్నత పాఠశాలలో ఫాతిమాషేక్ జయంతి



గూడూరు, జనవరి 9, ప్రభాతవార్త

ఆధునిక భారత దేశ తొలి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయిపూలేతో కలిసి పని చేసిన మరో సంఘ సంస్కర్త ఫాతిమాషేక్ 193వ జయంతిని గూడూరులోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫాతిమాషేక్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పార్నంది రామయ్య మాట్లాడుతూ ఆధునిక భారత తొలి ముస్లిం టీచర్‌గా ఫాతిమాషేక్ చేసిన కృషిని పూలే తన భర్తకు రాసిన లేఖల్లో పేర్కొందని, దీని ద్వారానే ఫాతిమాషేక్ బాహ్య ప్రపంచానికి తెలిసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం స్వరూప, సిఆర్‌పి శోభన్‌రెడ్డి, సంఘ ప్రతినిధులు కొడం రజిత, మోకాళ్ల వెంకన్న, పిఆర్టీయు, టిడబ్ల్యుటియు, టిపిటిఎఫ్ నాయకులు మండల వెంకటేశ్వర్లు, శంకర్‌నాయక్, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ బాధితురాలికి ఆర్థికసాయం

గూడూరు, జనవరి 9, ప్రభాతవార్త

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో గత కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న పొడుగు సోమక్కకు వైద్య చికిత్సల నిమిత్తం అక్కడి పృథ్వి యూత్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆర్థికసాయమందించారు. ఈమేరకు మంగళవారం సోమక్కను పరామర్శించిన యూత్‌క్లబ్ ప్రతినిధులు తమవంతు సాయంగా రూ.6వేలు అందజేసారు. నిరుపేద కుటుంబానికి చెందిన సోమక్కను ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలని, ఆమెకు ప్రాణభిక్ష పెట్టాలని యూత్ అధ్యక్షుడు ముత్యం శ్రీనివాస్ విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో యూత్‌క్లబ్ సభ్యులు పలువురు పాల్గొన్నారు.



## దీప్‌దాస్ గుప్తాను కలిసిన చరణ్‌గౌడ్



కేసముద్రం, జనవరి 9, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి దీప్‌దాస్ గుప్తాను ఎన్ఎస్‌యుఐ మానుకోట జిల్లా అధ్యక్షుడు చరణ్‌గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసారు. ఈమేరకు మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో దీప్‌దాస్ గుప్తాను కలిసిన చరణ్‌గౌడ్ ఆయనను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో జిల్లాల వారీగా ఎన్ఎస్‌యుఐ పని చేయడంపై ఆయనతో చర్చించినట్లు చరణ్‌గౌడ్ ఈ సందర్భంగా తెలిపారు.

# గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## ఉపాధ్యాయసంఘ క్యాలండర్ ఆవిష్కరణ



కొత్తగూడ జనవరి 9 ప్రభాతవార్త

టీఎస్ టీడబ్ల్యూటీయు క్యాలెండర్ ను పంచాయత్‌రాజ్, స్త్రీ శిశుసంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ(సీతక్క) మంగళవారం హైదరాబాద్ లోని క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ టీడబ్ల్యూటీయు రాష్ట్ర అధ్యక్షులు వజ్జ సురేందర్, ప్రధాన కార్యదర్శి దారావత్ రాజు, ఉపాధ్యక్షులు ఐలబోయిన వీరయ్య, సహాయ కార్యదర్శి రాంచంద్రనాయక్, నాయకులు వాసం వీరస్వామి, చుంచ సారయ్య, కొక్కెర రమేష్, నాలి కోటయ్య, జబ్బ రవి, మల్లెల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## 11న ఎక్సైజ్ కార్యాలయంలో వాహనాల వేలం

గూడూరు, జనవరి 9, ప్రభాతవార్త

గూడూరు ఎక్సైజ్ కార్యాలయంలో ఈనెల 11న వాహనాల వేలం నిర్వహిస్తున్నట్లు సిఐ భిక్షపతి తెలిపారు. వివిధ కేసుల్లో సీజ్ చేసి ఉంచిన ఈ వాహనాలను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బహిరంగ వేలం వేస్తున్నట్లు తెలిపారు. ఒక లారీ, వ్యాన్, రెండు అశోక్ లేలాండ్ గూడ్స్ క్యారియర్ వాహనాలు, ఒక బొలెరో గూడ్స్ క్యారియర్ వాహనంతో పాటు పలు ద్విచక్రవాహనాలకు వేలం నిర్వహించనున్నట్లు తెలిపారు. వేలంలో పాల్గొనదలచిన వారు స్వయంగా వాహనాలను చూసుకోవాలని కోరారు. వేలంలో పాల్గొనే వారు ద్విచక్రవాహనాలకు రూ.20వేలు, ఇతర వాహనాలకు రూ.1 లక్ష చొప్పున వేలం రోజున డిపాజిట్‌గా చెల్లించాలని సిఐ తెలిపారు.

## దొంగతనాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

కేసముద్రం, జనవరి 9, ప్రభాతవార్త

కేసముద్రంలో ఇటీవల జరుగుతున్న దొంగతనాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ వంశీధర్ కోరారు. దొంగల బెడద తీవ్రంగా ఉన్నందున అవసరమైన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై గ్రామాల్లో కూడా తమ సిబ్బందిని పెట్టి విస్తృత ప్రచారం చేయిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. తమ పనుల కోసం లేదా వేరే గ్రామాలకు వెళ్లినప్పుడు పక్క ఇళ్లవారికి, పోలీసులకు సమాచారం ఇచ్చి వెళ్లాలని సూచించారు. అపరిచిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే అప్రమత్తమై తమకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ కోరారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

కేసముద్రం రూరల్, జనవరి 9, ప్రభాతవార్త

మండలంలోని కోరుకొండపల్లి గ్రామంలో పత్రికా విలేఖరి కొత్తపల్లి రాములు తల్లి కొత్తపల్లి లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మరణించగా మంగళవారం సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు చిలువేరు సమ్మయ్యగౌడ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం 50కేజీల బియ్యం, నెలకు సరిపడా నిత్యవసర వస్తువులను అందజేశారు. అనంతరం మృతురాలి కుమారులు కొత్తపల్లి ఉప్పలయ్య, సాలయ్య, రాములు, వెంకన్నలను పరామర్శించి ప్రగాఢసానుభూతి వ్యక్తం చేశారు. ధైర్యంగా ఉండాలని వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట దామరకొండ ప్రవీణ్, సామల నర్సయ్య, కాంగ్రెస్ నాయకులు మేడి ఉపేందర్, మూల భూలోకరెడ్డి, సట్ల శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ నాగెల్లి జ్యోతి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే కార్మికులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

**-వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి**

ప్రభాతవార్త-సుబేదారి:

రైల్వే కార్మికులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం కాజీపేటలో రైల్వే ఎంప్లాయిస్ సంగ్ ఆధ్వర్యంలో ఏపిఎస్‌ను వెంటనే అమలు చేయాలని కాజీపేట రైల్వే స్టేషన్ ముందు చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సంఘీభావం తెలియజేశారు. దీక్షలో కూర్చున్న కార్మికులందరికీ పూలమాలు వేసి దీక్ష శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఓల్డ్ పెన్షన్ స్కీం(ఏపిఎస్)



విధానాన్ని వెంటనే అమలు చేయాలని కేంద్ర ప్రభు త్వంపై రైల్వే కార్మికులు చేస్తున్న నిరసన కార్యక్రమానికి సంఘీభావం తెలియజేస్తూ రైల్వే కార్మికులు వృత్తిలో ఉన్నప్పుడు, పదవీ విరమణ అనంతరం కూడా మనశ్శాంతి లేకుండా కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం చేస్తున్నదని, రైల్వే కార్మికుల భద్రత పట్ల నిర్లక్ష్యం చేస్తున్నదని, జాతీయ స్థాయిలో ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ విధానాలను ప్రవేశపెడితే నేడు బిజెపి మోడీ ప్రభుత్వం వ్యాపార దృక్పథంతో కేంద్ర ప్రభుత్వం ఆస్తులను, సంస్థలను ప్రైవేట్ పరం చేయుటకు కుయుక్తులు పన్నుతూ ప్రజల కార్మికుల జీవితాలతో ఆట లాడు తున్నారని ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలకు ఇది మంచిది కాదని కొత్త విధానాన్ని వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రానున్న 3 నెలల్లో మరోమారు దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాబోతున్నదని తప్పకుండా రైల్వే కార్మికుల సమస్యల పట్ల ఓల్డ్ పెన్షన్ విధానాన్ని అమలు జరిగే విధంగా నా వంతు సహాయ సహకారాలు ఉంటాయని కార్మికులకు భరోసా ఇచ్చారు. మీ సమస్యను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు.

# వైద్యశాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**మొదటి పేజి తరువాయి :**

ఉండాలన్నారు. తొలుత తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలో నిర్వహిస్తున్న వైద్యశాఖ పనితీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. గూడూరు, గార్ల కమ్యూనిటి హెల్త్‌సెంటర్‌లు 30పడకల ఆసుపత్రులగా తమ పరిధిలో ఉన్నాయని జిల్లా వైద్యవిధాన పరిషత్ పర్యవేక్షకులు డాక్టర్ వెంకట్రాములు తెలిపారు. తొర్రూరు, మరిపెడ ఆసు పత్రుల్లో కూడా తమ పరిధిలోకి రాను న్నాయని కలెక్టర్ దృష్టికి తీసుక వచ్చారు. అనంతరం మెడికల్ కళాశాల పనితీరును అడిగి తెలుసు కున్నారు. సర్వేనెంబర్ 551లో 30ఏకరాల్లో మెడికల్ కళాశాల నిర్మాణ పనులు కొనసా గుతున్నా యన్నారు. 150మంది విద్యార్థులతో మొదటి సంవత్సరం పూర్తి అవగా రెండవ సంవత్సరం కొన సాగు తుందన్నారు. సాధారణ ఆసుపత్రి నిర్వహణ తీరును పర్యవేక్షకులు శ్రీనివాస్ వివరిస్తూ 100 పడకలతో



కొనసా గుతున్న ఏరియా ఆసుపత్రిని 330బెడ్స్‌తో రోగులకు అందుబాటులోకి తెచ్చామన్నారు. జిల్లావైద్య ఆరోగ్యశాఖ పనితీరును డాక్టర్ అంబరీష వివరిస్తూ జిల్లాలో 20ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నట్లు మరో మూడు అదనంగా చేపట్టినట్లు తెలిపారు. రెండు కమ్యూనిటి హెల్త్‌సెంటర్‌లు ఉండగా 173సబ్‌సెంటర్లు ఉన్నాయని, 139హెల్త్ వెల్నెస్ సెంటర్‌లు ఉన్నాయన్నారు. టివి వ్యాదులపై ప్రజలకు అవగాహన పెంచాలని మలేరియా, ఫైలేరియా డెంగ్యూ కేసులు నమోదు అవ కుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమా వేశంలో జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి శ్రీనివాస్, జిల్లా వైద్యవిధానపరిషత్ పర్యవేక్షకులు డాక్టర్ వెంకట్రాములు, మెడికల్‌కాలేజి ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, పలువురు వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నేడే వీరభద్రుని బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**మొదటి పేజి తరువాయి :**

ప్రారంభం. తెలంగాణలో ప్రసిద్ధి గాంచిన ఉత్తర తెలంగాణలో కొత్తకొండ వీరభద్ర బ్రహ్మోత్సవాలు సంక్రాంతి పర్వ దినాన ఘనంగా నిర్వహించబడతాయి.

**-క్షేత్రస్థల పురాణం:**



కాకతీయ రుద్రేశ్వర్లు కాలం నాటి కీర్తిశకం 16 వందల సంవత్సరాల ప్రాంతంలో మల్లికార్జున పండితుని మనవడు కేదారి పండితులు ప్రతిష్టించబడినదిగా పురాణాలు చెబుతున్నాయి. వీరభద్ర స్వామి వారు మొదట కొండపై వెలసి స్వామి వారు ఆలయం చుట్టూ సప్తగుండాలు కీర్తి శకం 16 శతాబ్దం ప్రాంతంలో కొంతమంది కుమారులు కొండపైకి ఎడ్ల బండి కట్టుకొని పోయి ఉండి అక్కడ అవసరమాకు కలపను కొట్టుకొని చూడగా వారి బండ్లు ఎడ్లు కనిపించకపోవడంతో అటు ఇటు తిరిగి రాత్రి కొండపై నిద్రించడంతో వారికి కలలో కనిపించి నన్ను కొండపై నుండి దించి కింద గల ఆలయంలో ప్రతిష్టింపమని కోరగా మల్లికార్జున పండితుని మనవడు కేదారి పండితులచే కొండ కింద వీరభద్రుడిని ప్రతిష్టించడంతో ఆనాటి నుండి నేటి వరకు దేవాలయంలో స్వామివారి బ్రహ్మోత్సవాలు వారం రోజులు సంక్రాంతి పర్వదినాన అతిపెద్ద జాతరతో నిర్వహించబడుతున్నది. ఈనెల 10న భద్రకాళి సమేతా వీరభద్రుని కళ్యాణ మహోత్సవం నిర్వాహణతో ప్రారంభమై ఈనెల 14న భోగి, 15న సంక్రాంతి బండ్లు తిరుగుట, 16న ననాగవల్లి పుష్పయాగం, 17న త్రిశూల స్నానం, 18న అగ్నిగుండాలతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి.

**-కళ్యాణ మహోత్సవానికి అతిధులుగా మంత్రులు రాక:**

వీరభద్ర బ్రహ్మోతస్వఆలకు భక్తులు హైదరాబాద్, నిజాంబాద్, సిద్దిపేట్,



కరీంనగర్, జనగాం, వరంగల్, ఆరు లక్షల నుండి ఏడు లక్షల భక్తులు దర్శించుకునే ఈ బ్రహ్మోత్సవాలకు స్థానిక ఎమ్మెల్యే, రవాణా, బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్, వరంల్ ఎమ్మెల్యే, దేవాలయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, ములుగు ఎమ్మెల్యే, మంత్రి సీతక్క బ్రహ్మోత్సవాలకు హాజరయ్యే అవకాశం ఉంది. ఈ బ్రహ్మోత్సవాలకు ఆలయ సిబ్బంది సర్వం సిద్ధం చేశారు. విద్యుత్, నీటి సరఫరా వివిధ రంగాలతో ఆలయ ప్రాంగణం నిర్మించు గొలుపే రంగు రంగుల విద్యుత్ కాంతులతో సర్వం సిద్ధం చేశారు. బ్రహ్మోత్సవాలు నిర్వ హించడం ఆలయ కమిటీ లేకపోవడం కొసమెరుపు .



# సీఎం రేవంత్‌రెడ్డికి ఐలోని జాతర ఆహ్వానం

ఐనవోలు, జనవరి09, ప్రభాతవార్త



చారిత్రక శైవక్షేత్రమైన శ్రీమల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాలు(జాతర)ఈ నెల 13కు ప్రారంభమై ఉగాది వరకు అత్యంత వైభవంగా జరుగుతాయి. ఈ మేరకు హైదరాబాద్‌లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని దేవాదాయ ధర్మదాయశాఖ మంత్రి కొండా సురేఖతో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు, ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు మర్యాదపూర్వకంగా మంగళవారం కలిసి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు. జాతరకు హాజరు కావాల్సిందిగా సీఎంను కోరారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డికి స్వామి వారి శేషవస్త్రాలు బహుకరించి, ఆలయ వేద పండితులు వేద మంత్రా లతో ఆశీర్వ చనం చేసి తీర్ధ ప్రసాదాలు అందజేశారు. అనంతరం సీఎంకి స్వామి వారి చిత్రపట జ్ఞాపికను అందించారు. సీఎంని కలిసిన వారిలో ఆలయ ఉప ప్రధాన అర్చకులు పాతర్లపాటి రవీందర్, అర్చకులు నరేష్ శర్మ, వేద పారాయణదారులు పురుషోత్తంశర్మ, విక్రాంత్ వినాయక జోషి, జూనియర్ అసిస్టెంట్ అద్దంకి కిరణ్‌కుమార్, జిల్లా కిసాన్‌సెల్ అధ్యక్షుడు పింగిళి వెంకట్‌రెడ్డి, సీనియర్ న్యాయవాది నిమ్మాని శేఖర్‌రావు, సీనియర్ నాయకులు కుందూరు వెంకట్‌రెడ్డి, వర్ధన్నపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబిడి రాజిరెడ్డి, నాయకులు గొట్టి ముక్కల రమాకాంత్‌రెడ్డి ఉన్నారు.

# ప్రజాపాలన వెబ్‌సైట్‌ను ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:



హెచ్‌టీటీపీఎస్:// ప్రజాపాలన. తెలంగాణ. గావ్. ఇన్ పేరుతో వెబ్‌సైట్ ద్వారా మీ దరఖాస్తు స్టేటస్ తెలుసుకునే అవకాశం నిమిత్తం సీఎం రేవంత్‌రెడ్డి ఈ వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. మీకు ఇచ్చిన రశీదుపై ఉన్న నంబర్ ద్వారా లాగిన్ కావాలని, ప్రస్తుతం కొనసాగుతున్న దరఖాస్తులను ఆన్‌లైన్ చేసే ప్రక్రియ డేటా ఎంట్రీ పూర్తయ్యాక వెబ్‌సైట్ అందుబాటులో మీ దరఖాస్తు వివరాలు ఉంటాయని, ఈ నెల 17వ వరకు డేటా ఎంట్రీ పూర్తయ్యే అవకాశం ఉందన్నారు. ప్రజాపాలనలో మొత్తం కోటి 25లక్షల దరఖాస్తులు వచ్చినట్లు సమాచారం.

# సీఎంఆర్ బియ్యం లక్ష్యాలను పూర్తిచేయాలి

**మొదటి పేజి తరువాయి :**



మండలం మన్‌పహాడ్‌లోని శ్రీసాయి మోడ్రనన రైస్‌మిల్, లింగాల ఘణ పురం మండలం కృష్ణాజీగూడెం, శ్రీ విజయదుర్గా రైస్‌మిల్లులను తనిఖీచేశారు. ఈసందర్భంగా సీఎంఆర్ లక్ష్యాలను పదిరోజుల్లో పూర్తిచేయాలని మిల్లర్లను సీఎంఆర్ బియ్యం లక్ష్యాలను పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలని రైస్‌మిల్లుల లక్ష్యాలను పూర్తి చేసేందుకు డిప్యూటీ తహసీల్దార్ సివిల్‌సప్లయ్ అధికారిని నియమించినట్లు తెలిపారు. అదేవిధంగా దేవరుప్పుల మండలకేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఐకేపీ సెంటర్లలో ప్రజాపాలన సందర్భంగా స్వీకరించిన దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియ కంప్యూటరీకరణను తనిఖీ చేశారు. దరఖాస్తు చేసుకున్న వివరాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా జాగ్రత్తగా నమోదు చేయాలని, సంబంధిత డాటా ఎంట్రీ ఆపరేటర్లు ఈనెల 17వ తేదీలోగా మొత్తం దరఖాస్తుల డేటా ఎంట్రీ పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారులు డీఈవో కె.రాము, హుస్సేన్, డీసీఎస్ఓ రోజారాణి, ఉమామహేశ్వరరావు, శ్రీనివాస్, దేవపాల్గొన్నారు.